Reg. No. 1118. 31605

విడిపత్రిక అణ్ణన్నర.

ఆంధ్రపత్రిక

Founder : K. NAGESWARA RAO

VOL 31. ANDHRA PATRIKA, MADRAS THURSDAY, 27-4-1944 No 23

ఉఖ్రుల్ రస్తాన మిత్రపురోగమనం

కొహిమా మిట్టపై దట్టమైన పొగలు

బిషణ్‌పూర్‌రంగంలో యుద్ధంజరుగుతూనేవుంది

సింహళం, ఏప్రిల్ 25:

కొహిమా రణరంగంలో చెప్పదగిన మార్పుఏమీలేదు. మణిపూరు రస్తాన రెండు శత్రు తిరుగుదాడులను తిరుగగొట్టాం. ఈ రోడ్డుపై శత్రువు వేసినఆడ్డును ఒక బ్రిటిషు సేన తీసివేసింది. శత్రు అగ్రస్థానాలను తుడిచిపెట్టి భారతీయసేన బరాటీ టాంకు నిర్వంసక ఫిరంగిని పట్టుకుంది. అని ఆగ్నేయ ఆసియా కమాండు ప్రకటన చెబుతోంది.

కొహిమా కొండలపై నల్లని పొగలు ఆకాశమంతా అలముకొంటున్నాయి శత్రువుపై దెబ్బతియ్యటానికి మిత్రసేనలు టాంకులు ఫిరంగులతో సహా కొహిమా పైపుకు తరలివస్తున్న మిత్ర విజృంభణ సూచనగా బాంబర్లువచ్చి మంటల లేపిపోయినయి. ఈ మంటలు ఆరకుండా వుండేటట్లు చూస్తున్నాం. దిమాపూరు కొహిమారోడ్డు కొండలపై నాగాకుటుంబాల్వారు ఫిరంగుల కఠోరధ్వనుల వినలేక చెవులల్లో వేళ్లు పెట్టుకొని కూర్చున్నారు. అని 14 వ సేనలో వున్న పరిశీలకుడు 22 వ తేదీన వ్రాస్తున్నాడు.

బిషన్‌పూరురంగ పోరాటం

బిషన్‌పూరు పశ్చిమాన మిత్రసేనలు శత్రువుతో బాగా తలపడుతున్నయి. బిషన్‌పూరు సిల్చార్ రోడ్డు మణిపూరు రోడ్డు వెయ్యకపూర్వమే వేశారు. మణిపూరురోడ్డు లేనప్పుడు ఈ సిల్చారుదారి వెంటే ఇంఫాలుకు వెళ్లాలి 1890 లో కర్జన్‌ప్రభువు మణిపూరు మేనాలో వెళ్లాడు. ఇప్పుడు బట్లూచిన్న మోటార్లు - గూడా పోవచ్చు. బిషణ్‌పూరుకు ఎగువ కొండపైనుండా సిల్చార్ దారివుంది. ఇక్కడే ఇప్పుడు భీషణంగా పోరుజరుగుతోంది "బిషణ్‌పూరు నుంచి లాళిపూర్‌కు 100 మైళ్లు. ఈ రోడ్డును చాప్ ఫోర్స అనే ఆయన 1942 జూన్-నవంబరు మాసాలమధ్య వేయించాడు. ఇది ఇతరు లెవరివల్లా కాకపోయింది" అని ఒక రాయి చెబుతూవుంటుంది ఇక్కడో పెద్దపులివుంది వచ్చేపోయేవాళ్ళను విరుచుకు తింటుంది. ఎంతమంది కొడదామని చూసినా ఇంకా దొరకకుండావుంది.

ఈరోడ్డు పెద్ద అడవులుగుండా పోతుంది నాగాజాతివాళ్లు కూలీలు నివసిస్తూవుంటారు నాగరికత వాసనఅంటే వీళ్లకు గిట్టదు చేపలు, కోతులూ, కుక్కలు, తింటారు. విల్లెక్కుపెట్టి దొరికిన జంతువుల మాంసాన్నిగూడా భక్షిస్తారు ఇక్కడ రోడ్డు వెయ్యలేమంటే వెయ్యలేమనుకున్నారుగాని చాప్‌మన్ వేసి చూపించాడు. మలేరియా, గ్రహణి, మున్నగు వ్యాధులు కాలవాలమైన భూమి. పాములు పూరికే తిరుగుతూవుంటాయి. వర్షాకాలం వస్తే ఏళ్లు కోళ్లూ ఏకమౌతాయి. చూస్తే గుండె జలదరించి పోవాల్సిందే.

ఇంఫాల్‌రంగయుద్ధం

ఉఖ్రుల్‌పోయే రోడ్డుపై మిత్రసేనలు ముందుకు పోతూనే వున్నయి. ఇంఫాల్‌కు వుత్తరాన 22 మైళ్లల్లో మణిపూర్ రోడ్డు పైవున్న కుల్లాటాంగ్ మిత్ర హస్తగతమైంది. బ్రిటిషుసేన రోడ్డు కిరువైపులా బయలుదేరింది. మధ్యాహ్నం ఆ పూరుకు వచ్చేదాకా శత్రు పురుషకంటపడలేదు. అక్కడనుటుకు వెళ్లిచ్చిన శత్రుసేనలపై పేటలేగొట్టాం. ఇక్కడ కథ ఇల్లా వుండగా తూర్పున భారతీయసేనలు యెదిర్చేవా డెక్కరుపడకుండానే చుట్టి రాగలిగినయి. ఎక్కడ ఓటిదెబ్బ వినిపిస్తుందా, యెక్కడ కొడదామా అని శత్రువు చూస్తున్నాడు. మణిపూరును పట్టుకోవాలని ప్రాకులాడుతున్నాడు ఇంఫాల్ వుత్తరాన మాత్రం ఇక మిత్రసేనలకు పరిస్థితి అనుకూలమైపోయింది. అని ఒక పరిశీలకుడు వ్రాస్తున్నాడు.

మొగాంగ్ ప్రాంత క్రమం

మోగాంగ్‌రంగంలో మిత్రపదాతిదళం ఫిరంగులూ టాంకులూ క్రమంతప్పకుండా గడియారంలా తిరుగుతున్నయి. వీటి ఫలితాలు అద్భుతం. అయినా ఇంకొన్ గట్టోలనుకు ఉత్తరాన ఒకమైలు లోనే మనంవున్నాం. మన పురోగమనం నిమ్మళంగావుంది. 22 వ తేదీన ఏమూసాటున శత్రువుపై పడేప్పటికి లద్దర్లిల్లిపోయాడు తెప్పరిల్లి దెబ్బతియ్యాలని చూచేప్పటికి మళ్ళీ దెబ్బకొట్టాం. మన గమనాన్ని ఆలస్యంచేయగలుగుతూ, తీవ్రమైన నిరోధం కలిగిస్తున్నాడు గాని అంతకన్న ఏమీ చెయ్యలేక పోతున్నాడని అ. ప్రె విలేఖరి గోపాలన్ వ్రాస్తున్నాడు.

మొదటియాత్రలో 26 గ్లయిడర్లు మొత్తం 54 బయలుదేరినయి బర్మాలోని బ్రాడ్వే విమానాశ్రయానికి 37 చేరినయి చిండ్విన్‌కు పశ్చిమంగా 8, జపాను ఆక్రమిత ప్రాంతంలో 9 దిగినవి. బ్రాడ్వేలో మొదటదిగినవన్నీ దాదాపు నాశనమైనట్లే. 30 మంది వైమానికులు మరణించారు. 33 గురు గాయపడ్డారు. ఇకవచ్చేవి రావద్దని సూచనచేశాం ఒకడు చిండ్విన్ నది ఈదుకు బయటబడ్డాడు. శత్రువుగూడా విమాన బలాన్ని ఇనుమడింప జేస్తున్నాడని తెలిసి మన వ్యూహాన్ని మార్చేశాం. చౌరంఘీ అనే విమానాశ్రయాన్ని నిర్మించాం.

చౌరంఘీలో విడిగేటు సేనలు దిగటంతోనే ఆ విమానాశ్రయాన్ని మూసేశాం. మర్నాడు శత్రువు బాంబులు వేశాడు. 11 వ తేదీన వేలకువేలు సేనల్ని 50 లక్షల పౌన్లు పదార్థాలు, 1183 కంచరగాడిదలనీ, 175 గుర్రాల్ని రెండు చోట్లా దింపాం. మార్చి 18 వ తేదీదాకా బ్రాడ్వేపైకి జపానుదాడి కానేలేదు. దాడివచ్చాకగూడా మన సప్లయిలకు ఏమీ ఆటంకం కలగలేదు.

మరేంభయంలేదు

కొత్రేస్ విమానదళంలో వుండిన కర్నల్ అల్లిసన్ న్యూయార్కులో మాట్లాడుతూ 24 వ తేదీన ఇల్లాచెప్పాడు బర్మాలో చిండిట్ల సంరంభాన్ని గూర్చి నిర్భయంగా వుండమనీ, వారు ప్రశంసనీయంగా పాటుపడుతున్నారనీ చెబుతున్నాను. రెండుచోట్ల విమానాలు దింపుదామనుకున్నాం. అందులో ఒక వ్యూహాన్ని శత్రువు ఛేదించాడు అందువల్ల యాభైమంది సేనను రెండోచోటనే దింపాం. అక్కడ శత్రువు వస్తే సమాధానం చెపుదామనుకున్నాంగాని వానిజాడ కనిపించలేదు. కొన్నాళ్లు పోయాక వేగువిమానాలు పంపాడుగాని వాటిలో అయిదింటిని కొట్టేశాం.

చెంగ్‌చో యుద్ధం

శత్రుబలముల ఉధృతి

చుంకింగ్, ఏప్రిల్ 24:

హునాన్ మధ్యభాగంలో జరిగే యుద్ధంలోకి శత్రువు 60,000 మంది సైనికులను విసిరినాడు. గత 24 గంటలలో యుద్ధరంగం మరింత విశాలమైనది. ఉభయ పక్షములకు విపరీతంగా నష్టం కలిగింది.

చెంగ్‌చోవద్ద పరిస్థితి ప్రస్తుతం ఏమీ తెలియదని చైనా అధికార ప్రకటన. అక్కడ సంకుల సమరం జరుగుతూ వుండెనని నిన్నటివార్త. చెంగ్‌చో నైరృతిన 15 మైళ్లలో గల ఒక పట్టణాన్ని జపాను దళములు సమీపించినవి. ఆ పట్టణం వెలుపల సంఘర్షణలు జరుగుతున్నవి. శత్రుబలం 10,000 లకు మించివుంటుందని చైనా అధికార ప్రకటన తెలియజేస్తున్నది. చెంగ్‌చో ప్రాంతంలో పరిస్థితి విషమిస్తే, చైనా బలములు తప్పించుకు వెళ్లడానికి అనువైన మార్గాన్ని వశపఱచుకోవలెనని శత్రుసేనల ప్రయత్నం.

పంజ్రాపూర్ బాంబు కేసు

విడుదలైనవారిని తిరిగి అరెస్టుచేయాలని తీర్పు

కరాచీ, ఏప్రిల్ 25:

పంజ్రాపూర్ బాంబు కేసులో ముద్దాయిలను ప్రత్యేక విచారణ సంఘంవారు విచారించి తీర్పు చెప్పారు. ఫెడరల్‌కోర్టు ఈ తీర్పును తోసిరాజన్నది. విచారణ సంఘంవారు విడుదల చేయించిన నల్గురు ముద్దాయిలను తిరిగి అరెస్టు చేయాలనీ, పునః విచారణ ప్రారంభించాలనీ పానిక న్యాయస్థానం కొత్త తీర్పు ఇచ్చింది. విడుదలైనవారిని తిరిగి అరెస్టుచేయడానికిగాని, మళ్లీ విచారించడానికి గాని వీల్లేదని ప్రతివాదుల వాదన. స్పెషల్ క్రిమినల్ కోర్టుల ఆర్డినెన్సు కింద ఏర్పాటైన విచారణ సంఘంవారు ముద్దాయిలను మొదట విచారించారు. ఫెడరల్‌కోర్టు తీర్పును చట్ట విరుద్ధమని నిర్ణయించింది.

గాంధిజీ నాయకత్వం

కాన్పూర్ ప్రచారకుల సంపూర్ణ విశ్వాసం

కాన్పూర్, ఏప్రిల్ 25:

కాన్పూర్‌లోని కాంగ్రెస్ ప్రచారకులందరూ శివనారాయణ టాండన్‌గారి అధ్యక్షతన కింద సమావేశమై, మహాత్మా గాంధి నాయకత్వం పట్ల సంపూర్ణ విశ్వాసాన్ని ప్రకటించారు.

స్వీడన్ సమాధానానికి అమెరికా అసంతృప్తి

జర్మనీకి స్వీడన్ ఎగుమతులు

వాషింగ్టను, ఏప్రిలు 25:

జర్మనీకి స్వీడెను యెగుమతుల విషయమై అమెరికావారు పంపిన లేఖకు స్వీడెను ఒసంగిన ప్రత్యుత్తరము సంతృప్తికరముగా లేదని అమెరికా విదేశాంగమంత్రి కార్డెల్‌హల్‌గారు నేడు పత్రికాప్రతినిధుల సభలో చెప్పిరి. ఈవిషయమును పత్రికాప్రతినిధులతో చర్చించుచు, జర్మనీకి ముఖ్య యుద్ధసామగ్రి ఎగుమతిని ఆపుచేయవలసినదని స్వీడెనకు అమెరికా గావించిన విజ్ఞాపనమునకు స్వీడెనుపంపిన సమాధానము అమెరికను ప్రభుత్వమునకు చాల అసంతృప్తి కలిగించెనని కార్డెల్‌హల్‌గారనిరి.

మిత్రదేశములు సరఫరాలను ఆపునా ?

స్వీడెను ప్రత్యుత్తరము అసంతృప్తికరముగా నున్నదని కార్డెల్‌హల్ ప్రకటించిన తరువాత, ఈవిషయమును పునర్విచారింపవలెనని మరల పట్టుబట్టుటకు అమెరికను అధికారులు సిద్ధపడిరి. ఆర్థికముగా స్వీడెను విమర్శకుడియందున్నదనియు, ఆ దేశము మనస్సు మార్చుకొననియెడల ఉత్తరోత్తర ఆర్థిక దుస్థితి తప్పదనియు ఒక అధికారి చెప్పెను. ఈ విధముగానే స్వీడెను జర్మనీకి యుద్ధసామగ్రి యెగుమతి చేయుచుండిన యెడల ఇప్పుడు మిత్రదేశములనుండి స్వీడెనకు దిగుమతి అగుచున్న 17% (నూటికి 17 వంతులు) సామగ్రిని మిత్రమండలివారు ఆపుచేసెదరని తెలియుచున్నది. ఇదిగాక మారిన యుద్ధపరిస్థితులకు స్వీడెను అనుగుణముగా ప్రవర్తింపనియెడల జర్మనీ ఓడిపోయిన తరువాత మిత్రమండలివారు ఐరోపా దేశములకు పంపు సరఫరాలలో స్వీడెను వాటాకోరు హక్కుండదనిగూడ తెలియజేసెదరు.

స్వీడెను ప్రత్యుత్తరములోని మూడు విషయములు

అమెరికాకు స్వీడెనుపంపిన సమాధానములో మూడు ముఖ్య విషయములకలవు. (1) స్వీడెను మిత్రమండలివారి కోర్కెనంగీకరించుచో తమ తటస్థ ప్రతిపత్తికి భంగము కలుగును. (2) జర్మనీతో స్వీడెను వర్తకమిప్పుడు ఒక ఒడంబడిక ననుసరించి జరుగుచున్నది. ఈ ఒడంబడికను తాము భగ్నము చేయజాలరు. (3) మిత్రదేశములు తనకు 100 కి 17 వంతుల సామగ్రి పంపుచుండగా 100 కి 83 వంతుల సామగ్రికి స్వీడెను జర్మనీపై నాధారపడియున్నది.

ఇందువిషయమై ఒక అమెరికను అధికారి ప్రకటన గానించుచు స్వీడెనును బెదరించుటగాని, బలవంత పెట్టుటగాని అమెరికా ఉద్దేశ్యము కాదనియు, రెండు మూడు సంవత్సరముల క్రిందటి యుద్ధ పరిస్థితులకును ప్రస్తుత యుద్ధ పరిస్థితులకును భేద ముండుటచేత జర్మనీ ఒత్తిడికి తాను లొంగ నవసరములేదని స్వీడెను గ్రహింపవలెననియు చెప్పెను.

జర్మనీతో చేసికొన్న ఒడంబడికను భగ్నముచేయ వీలులేదని స్వీడెనుపట్టుబట్టిన యెడల తమ కట్టి ఒడంబడికలు యేదియు లేదనియు, అథవా వున్నను, ఇదివరలో గావించుకొనబడిన రహస్య ఒడంబడికలను స్వీడెను ఉల్లంఘించిన సందర్భాల నదహరింప వీలుననియు అమెరికా స్వీడెనుకు తెలుపునని అధికారరీత్యా తెలియుచున్నది.

రాయిటర్

మోటారు ప్రమాదం

పోస్ట్ మాస్టర్ జనరల్ మరణం

మదరాసు, ఏప్రిల్ 26:

మదరాసు పోస్టుమాస్టరు జనరలు ఖా. బ. రహిమాను సాహెబుగారు, నిన్న సాయంకాలం 5 గంటల వేళను మౌంటు రోడులో తను ఆఫీసుకు ఎదురుగా జరిగిన మోటారు ప్రమాదంవలన మరణించిరి. వారి ప్రక్కనున్న టెలిగ్రాఫ్స్ డైరెక్టరు ఎం. ఎ. జె. వాస్నాయకగారు కాలు ఎముక విరిగి చికిత్స నొందుచున్నారు.

వారిద్దరు ఆఫీసుకు ఎదురుగనున్న చర్చి ముందర రోడు ప్రక్కన కాలిబాట చప్టాపై నిలచి మాట్లాడుకొనుచున్నారు. ఒక మిలిటరీలారీ రౌండుటానావై పునుండివస్తూ, దానికి ముందున్న యింకొక మోటారులారీని తప్పించి ముందుకిపోవ యత్నించుచు, ఎదురుగ మైలాపూరునుండి వస్తున్న ట్రాంకౌటుతో డీకొనెను. దాంతో లారీ వెనుకనున్న లారీపై బడెను. అది పోయి నిలచియున్న ఉద్యోగులను దూరానికి త్రోసి పడ్రోసెను. అనేక గాయాలతో రహీమానుగారు జనరలు ఆస్పత్రికి వెంటనే గొంపోబడిరి. ఆయన ఒకగంటలో చనిపోయిరి ట్రాము కారు డ్రైవరును, కండక్టరు, ఒకస్త్రీ ట్రాములో నున్నవారికి చిన్నగాయాలయినవి. ట్రాము ముందరభాగం చెడిపోయింది. మిలిటరీలారీలడ్రైవరులిద్దరు అదృష్టవశాత్తు ఎట్టి హానిలేక బయటపడిరి. ఒక లారీలో నున్న ముగ్గురు సిపాయిలు గాయపడిరి. అందొకడు చనిపోయెను. పోలీసు ఉద్యోగులు వెంటనేవచ్చి పరిస్థితులు కనుగొనిరి.

రహీమానుగారికి భార్యయు, యిద్దరు కుమారులు, ముగ్గురు కుమార్తెలు గలరు. వయస్సు 52 సంవత్సరములు.

ఏ. ఐ. సి. సి. కార్యాలయ పరిస్థితి

అలహాబాదు మేజస్ట్రీటు తనిఖీ

అలహాబాదు, ఏప్రిల్ 25:

స్వరాజ్యభవనంలోవున్న అఖిలభారత కాంగ్రెస్ కమిటీ కార్యాలయానికి అలహాబాదు సిటీ మేజస్ట్రీటు గోవింద నారాయణగారు నిన్నవెళ్లి, అక్కడవున్న గ్రంథాలయాన్నీ, ఇతర వస్తువులను దాదాపు రెండు గంటలసేపు తనిఖీచేశారు.

చెదపురుగులవల్ల గ్రంథాలయానికి ఏమంత ఎక్కువగిన నష్టం సంభవించలేదని తెలుస్తున్నది

అఖిలభారత కాంగ్రెస్ కార్యాలయం వారి ప్రచురణలలో కొన్నిటి మాత్రమే చెదపురుగులు ముట్టుకున్నవనీ, మిగతా గ్రంథాలన్నీ చెక్కుచెదరలేదనీ కూడా తెలుస్తున్నది. గోవిందనారాయణ గారు తమ తనిఖీని గురించీ, ఇకమీద ఈకార్యాలయంవిషయంలో ప్రభుత్వం తీసుకోవలసిన శ్రద్ధనుగురించీ అధికారులకు ఒక నివేదికను అందజేస్తారు.

చెదపురుగులవల్ల ఏ. ఐ. సి. సి. కార్యాలయానికి కలిగిన నష్టాన్నిగురించి కేంద్రశాసనసభలో అజ్జరన్ మెంటు ప్రతిపాదనవచ్చిన సంగతి పాఠకులకు జ్ఞాపకం వుండే వుంటుంది. సంయుక్తరాష్ట్రాల ప్రభుత్వం ఈ కార్యాలయాన్ని గురించి శ్రద్ధవహిస్తుందనికూడా ఒకవార్తవచ్చింది.

జర్మనీ తపాలా హక్కులను స్వీడెన్‌తొలగింపు

స్టాక్‌హోం, ఏప్రిలు 25:

జర్మను సైన్యముల తపాలా హక్కులను స్వీడెను తొలగించెను. ఈ హక్కుల ద్వారా జర్మనులచే నడుపబడు ప్రత్యేక నౌకలు పెట్టెలు నార్వే, ఫిన్లాండులలోనికి వెళ్లుచుండెను. శనివారం అనంతరము జర్మను టపాలు నన్నిటిని స్వీడెనువారే చేరవేయుదురు.

రాయిటర్.

ఉత్తరఫ్రాన్సునుండి జనం ఖాళీ

లండను, ఏప్రిల్ 25:

ఫ్రాన్సు ఉత్తరభాగంలో నుండి అధికార్లు జనాన్ని ఖాళీ చేయిస్తున్నారు.

ఉజ్‌లాంగ్ దీవి ఆక్రమణ

మార్షల్ దీవులలో మరొక మిత్రవిజయం

హోలాండియాలో పురోగమనం

వాషింగటన్, ఏప్రిల్ 25:

మార్షల్ దీవులలో తూర్పు భాగాన ఉజెలాంగ్ దీవిని అమెరికను బలములు ఆక్రమించినవని అమెరికను పసిఫిక్ బల సర్వసేనాధిపతి ప్రకటించెను. దీనిలో మిలిటరీ గవర్నమెంట్ యేర్పడింది. మార్షల్ దీవులలో ఉజెలాంగ్ శత్రువుకు ఒక ప్రధానాశ్రయంగా వుండెను. ట్రక్ నుండి తూర్పున 644 మైళ్లలో దీనివుంది. దీనికి నైరృతిన 264 మైళ్లలో పోనాపే స్థావరం.

హోలాండియాలో డచ్ అధికార్ల పరిపాలన తిరిగి ఆరంభమవుతుందని తెలియవచ్చింది. ఈ ప్రాంతంలో మిత్రబలములు మరి 6 మైళ్లు పురోగమించినవి. ఐటేప్ ప్రాంతంలో దక్షిణాన టాడ్జీ, మరి మూడు దీవులు మిత్రదళముల వశమైనవి. వెవాక్‌పై అమెరికను విమానాలు గట్టిదాడులు జరిపినవి. మొత్తం ఈశాన్య న్యూగినీలో సంఘర్షణలలో 101 శత్రువిమానాలు కూల్చబడినవి.

ఐటేప్ వెలుపలి రక్షణ వలయం శత్రునిశ్శేషమైనదని అధికార రీత్యా నేడు ప్రకటింపబడినది. ఐటేప్ ప్రాంతంలో మిత్ర బలవశమైన టాడ్జీ విమానాశ్రయం నుంచి, హోలాండియాలో దాడిజరిపే దళములకు అమెరికన్ విమానాలు తోడ్పడగల్గుతున్నవి. సాబ్రాన్ అనే జనపదం అమెరికనుల వశమైనదని తెలుస్తున్నది. ఈ జనపదం కోస్తాలోనుంచి ఆరుమైళ్ల దూరానవున్నది.

యుద్ధమంత్రివర్గసభకు అధినివేశ ప్రధానుల కాహ్వానము

లండను, ఏప్రిల్ 25:

కేవలము బ్రిటిషు వ్యవహారములకు సంబంధింపని యుద్ధమంత్రివర్గ సభలకు హాజరు కావలసినదని బ్రిటనులోనుండు అధినివేశ ప్రధానుల నాహ్వానించుటయే తమ ఉద్దేశ్యమని డెప్యుటీ ప్రధానియగు ఆట్లీగారు నేడు కామన్స సభలో చెప్పిరి.

రాయిటర్.

హిట్లర్ - ముసోలీనీ సంప్రదింపులు

లండన్, ఏప్రిల్ 25:

హిట్లర్ ముసోలీనీ లుభయులు గత శని. ఆదివారాలు చాలా ముఖ్యవిషయములను గురించి సంప్రదించుకొన్నారని జర్మన్ వార్తాసంస్థ ప్రకటిస్తున్నది.

జర్మన్ విదేశాంగమంత్రి యోచిమ్ ట్రాప్, ఫీల్డ్‌మార్షల్ కీటెల్‌గారలు ఈ సంభాషణలలో పాల్గొన్నారు.

యుద్ధపరిస్థితిని గురించి, రిపబ్లికన్ ఫాసిస్టు (ముసోలీనీ) ఇటలీ ప్రభుత్వస్థితిని గురించి దీర్ఘచర్చ జరిగింది. చర్చ అనంతరం హిట్లర్ ఫాసిస్టు రాజ్యాల కర్తవ్యమును వివరిస్తూ ఒక ప్రకటన జేసెను.

హిట్లర్ - ముసోలీనీ సంప్రదింపులలో వివిధ ఆక్రమిత రాజ్యములందలి ప్రభుత్వాధిపతులుకూడా పాల్గొనిరి. అందరు కలిసి మిత్రబల దండయాత్ర నెదుర్కొనే నిమిత్తంగా ఆలోచనలుచేసిరి. ఇటలీనుండి, ఇతర ఆక్రమిత రాజ్యములనుండి సేనలను పంపించుటకు మరలించవలెనా? అనే సంగతిని గురించి చాలసేపు చర్చ జరిగింది.

తక్షణం జర్మనీకి జపాన్ ఏ విధంగా సహాయం చేయగలదో తెలుసుకోవడం అత్యావశ్యకమని సభవారు తీర్మానించుకొన్నారు.

ముసోలీనీ హిట్లరును కలుసుకోడానికి వెళ్లుతూవుండగా ఆయన కారు మీద ఎవడో ఒక బాంబు విసిరెను. కారుకొన్ని గజాలదూరాన బాంబు ప్రేలింది. ఎవరూ గాయపడలేదు.

సోఫియా కాలేజి

బొంబాయి, ఏప్రిల్ 25:

సోఫియాకాలేజిని బొంబాయి యూనివర్సిటీలో చేర్చుకోకుండా యుండుటకు బొంబాయి ప్రభుత్వం అనుమతించలేదు.

అ. ప్రె.

బ్రిటిష్ బడ్జెట్: 283 కోట్ల పౌనుల లోటు

కొత్త పన్నులు లేవు

లండను, ఏప్రిల్ 25:

బ్రిటిష్ కోశాంగశాఖామంత్రి సర్ జాన్ అండర్సన్ కామన్ససభలో కొత్త బ్రిటిష్ బడ్జెట్‌ను ప్రతిపాదిస్తూ అదనపు పన్ను లేవీ వుండవని ప్రకటించాడు.

1944-45 సంవత్సరానికి మొత్తం వ్యయం 593 కోట్ల 70 లక్షల పౌనులనీ, మొత్తం ఆదాయం 310 కోట్ల 20 లక్షల పౌనులనీ, ఆదాయంకంటే వ్యయం 283 కోట్ల50 లక్షల పౌనులనీ కూడా బ్రిటిషు కోశాంగ శాఖామంత్రి తెలియజేశాడు. ఆదాయానికీ వ్యయానికీ వున్న భేదాన్ని ఋణాలద్వారా భర్తీ చేయవలసి వుంటుందట. పన్నులద్వారా వసూలయే ఆదాయం మొత్తంలో సగభాగం వుంటుందనీ, పన్నుల ద్వారా ఇంత ఆదాయం గత సంవత్సరంలోగాని, గత యుద్ధంలోగాని లేదనికూడా సర్ జాన్ అండర్సన్ ప్రకటించాడు. బడ్జెటులో లోటును డాచుకున్న డబ్బు ద్వారా నుఇన్‌ఫ్లేషన్‌కు దారితీయనిది ఇతర పద్ధతుల ద్వారా సరాబట్టడానికి వీలున్నందువల్ల కొత్తపన్నులు వేయవలసిన అగత్యంలేదట.

పరిశ్రమలకు ప్రభుత్వ ధనసహాయమే లేకపోయి నట్లయితే, ఈ ఆర్థిక సంవత్సరంలో 1943 లో కంటే ప్రజల జీవన ప్రమాణం ఎక్కువై వుండేదనికూడా సర్ జాన్ అన్నాడు.

బ్రిటిషు ఎగుమతులను సృష్టించుకోవడం అవసరమనీ, అందుకు సమగ్రమైన నౌకాబలం వుండాలనీ, యుద్ధానంతరం బ్రిటిషు పారిశ్రామికాభివృద్ధికి ప్రభుత్వం సహాయపడుతుందనీ కూడా సర్ జాన్ అన్నాడు

వ్యవసాయదారు పుచ్చుకునే ఋణాలపై వడ్డీ రేట్లను బాగా తగ్గించడానికి గూడా ప్రభుత్వం పూనుకుంటుందట

జర్మనీకి తటస్థదేశాల సామగ్రిసహాయం

రష్యాపత్రిక ఆక్షేపణ

లండను, ఏప్రిలు 25:

తటస్థదేశాలవారు హిట్లరు యుద్ధయంత్రానికి కావలసిన అన్నివిధములగు సామగ్రిని సప్లయిజేస్తూ అవిధముగావారు యుద్ధాన్ని పొడిగిస్తున్నారని "యుద్ధము-కార్మిక ప్రజలు"అను రష్యను పత్రిక చెలిపిన అభిప్రాయాన్ని మాస్కో రేడియో యీవారాళ ప్రకటించెను. మిత్రదేశాలనుండి విశేష సామగ్రిని సహాయం పొందుతున్న యీ తటస్థదేశాలు యీ రీతిగా శత్రువుకుసప్లయిలను మానకుండుట ఏమాత్రం సహింపదగినది కాదు. సోవియటు యూనియను ధ్వజమెత్తిన హిట్లరు సేనలకు సహాయపడేందుకు స్వెయిను నుండి వేలకొలది సైనికులు పంపబడిన సంగతి రష్యాప్రజలు మరువలేరు. ఈ నాటికికూడా ఫిన్లండులోని జర్మను సేనలకు స్వీడెను రైలుమార్గాల ద్వారానే సప్లయిలు అందుచున్న విషయంకూడా రష్యనులు మరువలేరు. శత్రువుపై తుది విజృంభణకై సన్నాహాలు జరుగుచున్న యీ సమయమున శత్రువుకు యితరత్రా ఏమాత్రం సహాయం దొరకండు నట్లు చూచుట అవసరమని ఈ పత్రిక వ్రాసెను." (రాయిటరు)

రాజకీయసభ జరిపిన నేరం

బెజవాడలో 22 మందికి శిక్షలు

బెజవాడ, ఏప్రిల్ 26

జాతీయవారం సందర్భమున ఏప్రిలు 18 వ తేదీని బెజవాడలో రాష్ట్రీయ రాజకీయ సభ జరిపిన నేరమునకై 22 మంది కాంగ్రెసు వాదులకు (6 గురు స్త్రీలు సహా) నిన్నటిరోజున బెజవాడ జాయింటు మేజిస్ట్రేటు చెరీ 4 మాసాల కఠినశిక్ష రూ. 200 జరిమానా, దానిని చెల్లించకపోతే మరి రెండు నెలల కఠినశిక్ష దేశరక్షణ నిబంధన 5 (బి) క్రింద విధించెను. ముద్దాయిలందరు నేరం ఒప్పుకున్నారు వారందరిని మేజిస్ట్రేటు (సి) కాసులో నుంచెను. అందరినీ అలిపూరు జైయిలుకు తీసుకొనిపోయారు.

పైన తెలిపిన శిక్షలు యీ క్రిందివారికి విధింపబడెను.

మద్దాలి వెంకటసుబ్బమ్మ, తాతినేని వెంకటసుబ్బయ్య, గోపరాజు సరస్వతమ్మ, గోపరాజు మనోరమ, రాచర్ల శ్యామరాజ్యం, మద్దాలి రాజేశ్వరి, సీతారామమ్మ, మద్దాలి గోపాలకృష్ణయ్య, కొల్లి పూర్ణచంద్రరావు, మల్లికార్జున గుప్త, గరిమెళ్ల శ్రీరామశాస్త్రి, కనుమూరి కృష్ణమరాజు, కనుమూరి వెంకటరాజు, కనుమూరి సుబ్బరాజు, గొట్టుముక్కల సూర్యనారాయణరాజు, కనుమూరి రాజంరాజు, మంతెన సత్యనారాయణ, కనుమూరి వెంకటసుబ్బరాజు, కనుమూరి బాపిరాజు, కాళి నాగేశ్వరరావు, గోసెనుంట్ల బ్రహ్మానందం, నూతెక్కి సాంబశివరావు గార్లు.

స్వ. వి.

పంజాబ్ మంత్రి తొలగింపు

లాహోరు, ఏప్రిల్ 26.—

కి॥ శ్రీ॥ సర్ సికందర్ హయత్ ఖాన్ (మాజీ పంజాబ్ ప్రధాని) శ్వేతకుమారుడగు కెప్టన్ సర్దార్ షౌకత్ హయత్ ఖాన్‌గారిని మంత్రిపదవినుండి నేడు పంజాబ్ గవర్నర్ తొలగించెనని, అధికార రీత్యా ప్రకటింపబడినది.

షౌకత్ హయ్యత్ ఖాన్‌గారు మంత్రిగా తమ బాధ్యతలను నిర్వహించడంలో తీవ్రమైన అన్యాయంచేసినారు గనుక గవర్నర్ చర్యను తీసుకోవలసి వచ్చిందని అధికార ప్రకటన తెలుపుతున్నది

మిత్రులారా వీటిలో మీకేది ప్రియమైనది ?

స్వస్తిక్ టాయిలెట్ సబ్బులు

ఈ 5 స్వస్తిక్ సబ్బులలో మీకు నచ్చింది తీసుకోండి అది మీకు మనసారా నచ్చుతుంది.

సంవత్సరాల తరబడి పరిశోధన, బాగా పరిశీలించిన రసాయనాలు, ఈషణ్మాత్రంకూడా కల్తీలేని మూలికాతైలాలు, ప్రశస్తమైన ప్రాక్‌దేశపు పరిమళాలు, యీ స్వస్తిక్ సబ్బులను శ్రేష్ఠమైన సబ్బులుగా చేసినవి.

ఈ ఐదురకాలకూకూడ మీ చర్మారోగ్యాన్ని, సౌందర్యాన్ని పెంపొందించుటలో పోరాటి సాటిలేదు.

కాంతి దాని యొక్క నాజూకైన పరిమళంతో మీకు ఆనందము కలుగ చేస్తుంది.

సీకాకాయ్ మీ కేశాలను బలపరుస్తుంది.

శాండల్‌ఉడ్ తన నాజూకైన సుగంధంతో మీకానందం గొల్పుతుంది.

కుంది

నీం క్రిమిసంహారణ చేస్తుంది. వీటిలో దేనినైనావాడి మీచర్మం ఆరోగ్యవంతముగా, మృదులముగావుండడం గమనించండి

HS 79

THE SWASTIK OIL MILLS LTD., BOMBAY 15

స్వస్తిక్ ఆయిల్ మిల్సు లిమిటెడ్, బొంబాయి 15.

సేల్సుడిపో : 21, బేకర్‌స్ట్రీట్, మదరాసు.

నోటీసు

ఎం. అండ్ ఎస్. ఎం. రైల్వే

ఇందుమూలమున తెలియజేయునదేమనగా, 1 నుండి 21 వరకు గల ఫోలియోలు వాడబడి, యికత ఫోలియోలువాడని నుక్సు పెయిడ్ రశీదు పుస్తకము నెం. 05174 రు సాల్టుకొటార్సుకు జారీ చేయబడినది కనబడుటలేదు. కావున పైన తెలిపిన పుస్తకములోని నెం 05174/21 రు తరువాతి నుండియున్న ఎం ఎస్. ఎం. రైల్వే రశీదు పారములను యెవరును అంగీకరింపగూడదని ప్రజలకు హెచ్చరిక చేయడమైనది.

మద్రాసు 24-4-44 } టి. స్టీఫెన్‌సన్, చీఫ్ కమర్షియల్ మేనేజరు.

రిపర్టోరియల్ షీట్ (ఆంగ్లము)
వెల రు. 0-4-0.

హోమియోపతి వైద్యశాస్త్రము
తెలుగున తేటతెల్లముగ వ్రాయబడినది.
వెల రు 1-0-0.

సూక్ష్మలర్ సూక్ష్మవైద్యము
1 వ భాగము పండ్రెండు లవణములతో అన్ని వ్యాధులకును చికిత్సచేయవచ్చును. వెల: రు. 1/-
రచయిత -మల్యాల శ్రీ మాధవరావుగారు. బి.ఏ.,
మాధ్యాపస్మార సంబంధములగు వ్యాధులకు లక్ష్యతకరమగు చికిత్స

హోమియోపతి మెడికల్ హాల్,
పిఠాపురము (తూర్పుగోదావరి)

ఉచితము
గాఢంగా నిద్ర పట్టుటకు
అద్భుతమైన శాస్త్రీయ పరిశోధన

మా "వెస్టన్" వాసన చూచినచో గాఢంగా నిద్రపట్టుతుంది. రెండుగంటలవరకు మేలుకువరాదు. రెండుగంటలలోపుగా మేలుకోవాలంటే "యాక్షన్"ను వాసన చూపాలి ఇవి హాని చేయవు

"వెస్టన్", "యాక్షన్" కొనువారికి అందమైన యువతుల ఆర్టుఫోటోల సెట్టు పంపబడును. వెస్టన్ సీసా రూ. 2-15-0, యాక్షన్ రూ. 2-15-0. పోస్టేజి వేరు.
8 (2-69)

AMERICAN MAGIC HOUSE,
(A. P) Halqa No. 22, Amritsar.

నెరసిన వెంట్రుకలు
పోగొట్టుకొనుడు
"నివలైన్ హైరాయిలు" (రిజిష్టర్డు)



కెంట్రుకలు మంతనెరసినా సరే, అమూలాగ్రంగా నల్లగా నిగనిగలాడునట్లు చేయును. ఇది 10 సంవత్సరములకు పైగా దాక్టర్లచే వాడబడి నిఫార్సుచేయబడినది. రంగుచేయదు. మానివెయ్యండి. నేటినుంచే ఇవలైన్ వాడడం ప్రారంభించండి. పెద్ద సీసా రు 3-4/-లు, చిన్నసీసా రు 2/- మూడుసీసాలు కొంటే పోస్టేజి ఉచితం
ఏజంట్లు:—అప్పా అండ్ కో,
286, వైనాబజారురోడ్డు, మద్రాసు.
స్టాకిస్టులు —సి. జె సేత్, 2, బందర్ వీధి, మద్రాసు. న్యూ స్ట్రీట్, తిరుపతి

రు. 2,00,000 సంపాదించెను
అత్యద్భుత పరిశోధన
చిత్రమైన ఉంగరము

నపాక్ జిల్లామేజస్ట్రేటు శ్రీ వై. డి పూరిగారిచే ఎక్కువగా కొనియాడబడినది.
* విచిత్రమైన మానసిక శక్తి ప్రభావమున ఈ ఉంగరము తయారు చేయబడినది. దీనివలన ఎక్కువ చిత్రమైన పనులు నెరవేరును. దీనిని ధరించినవారికి ఎంతటి దుస్సాధ్యమైన వస్తువైనను లభించును, వివిధ రకముల రోగములు, అపాయముల వారినుండి కాపాడును. గ్రహదోష ముందదు ఎంతటి కఠిన హృదయులైనను మీకు వశులగుదురు కోర్టు వ్యవహారము, ప్రణయము, దనార్జనమున్నగు కార్యములలో జయము చేకూరును అది ఇది యనకనే ఆంగరక్షకునివలె పనిచేయును, ఒకసారి వాడి దీని అద్భుత ప్రభావమును కన్నులార చూడుడు ఖరీదు రు 1-15-0, ప్యాకింగు, పోస్టేజి అ॥ 13
మూడు ఉంగరముల ఖరీదు రు 5/- 12 ఖరీదు రు 18/- మాత్రమే, గుణములేదని ఋజువుచేసిన డబ్బు వాపసుచేయబడును.

మాసవారి రిపోర్టులు
వెండి, ధాన్యము ధరలను గురించి మేము క్రమముగా ప్రచురించుచుండు మాసవారి రిపోర్టులు ఎవాయమున పాటియాల సంస్థానములో నేటు శంఖనాద శ్రీ కృష్ణగాడు రెండు లక్షల రూపాయలు సంపాదించిరి. ఖరీదు రు 101/- లాభములో సూటికి 10 వంతు యిచ్చెదమని వాగ్దానము చేసినవారికి ఖరీదు రు 16-4-0 మాత్రమే 5(2-57)

EASTERN ARTS ACADEMY,
P B 233 LAHORE.

ఘనసారచందిని
ఎరుపు, పసిమి, తెలుపుగల శగలు. మూత్రపు మంట స్త్రీల కుసుమవ్యాధులకు వజ్రాయుధం. అనుపానమునకు చందిని ఆత్తరు సహా శెట్టు రు 2-1-0 పోస్టేజి రు. 0-9-9.
పి శి. ఏ అందు కంపెనీ,
ఆయుర్వేద సదనము, పెరిదేవి, నెల్లూరుజిల్లా.
మదరాసు బ్రాంచి —7, కీలమొదలితెరి, బార్డర్, పెరెట్టు లాడిజ్ ఎదురుగ.

గంటల పంచాంగం

తారణ సం॥ వైశాఖ శు॥ పంచమి
1944 సం॥ ఏప్రిల్ 27 గురువారం
సూ॥ పం రా 10 59 మృగ ఉ 8 51 వర్జ్యం సా 5 36 మొ 7-16 కు.
శు॥ షష్ఠి ఏప్రిల్ 28 శుక్రవారం
సూ॥ మ రా 11-35 అర్ధ) ప 9 49 వర్జ్యం రా 10-32 మొ 12-14 కు.

ఆంధ్రపత్రిక
తారణ సం॥ వైశాఖ శు॥ పంచమి
గురువారము

వార్తల నిషేధము

"తనవరకూ వస్తేనేగాని తెలియదు." రెనాల్డ్సు న్యూస్ పత్రిక, ఈ దేశమునందలి "సెన్సారు" చర్యలకు ఆగ్రహం వెలిబుచ్చుచూ గావించిన విమర్శలు ఈ సామెతను జ్ఞప్తికి తెచ్చుచున్నది. ఈ పత్రిక భారతదేశమునందలి వ్యవహారముల పరిశీలించి వార్తలు పంపుటకు ప్రత్యేకముగ నొక విలేఖరిని పంపినది. ఆ విలేఖరి ఇచటి స్థితులను వివరించుచూ పంపిన వార్తలను, ఈ దేశమునందలి 'సెన్సారు' అధికారులు మధ్య నాపి పరిశీలించి, ప్రధానమగు కొన్ని భాగాలను తీసివేసి మిగతా భాగాలను మాత్రమే పంపించారు. దీనినిబట్టి భారతదేశము నందలి అధికారవర్గము, "తనకు ఇష్టములేనటువంటి రాజకీయ విమర్శలను వార్తలను బ్రిటిషుప్రజలకు అందకుండజేయుటకు సెన్సారు నిబంధనలను పొగతెరగా ఉపయోగించుకొనుచుండి"రని రెనాల్డ్సున్యూస్ ఖండించుచున్నది.

పై విమర్శలతో ఏకీభవింపని వారీ దేశమునం దెవరును నుండరు. భారతదేశపు పత్రికలు ప్రజలూ గూడ మూడేళ్లగా నీ విధమగు చర్యల ఖండించుచునేయున్నారు. కాని భారతదేశ పరిస్థితులగురించీ, జాతీయనాయకుల వైఖరిని గురించీ నిజమును బ్రిటిషుప్రజలకు తెలియనీయకపోవడం అనేది కొత్తగా నిపుడు వచ్చినదిగాదు. అది ఆంగ్ల సామ్రాజ్యవాదులు చిరకాలం నుండీ అనుసరిస్తున్న పద్ధతే. శాంతి సమయంలో ఈ దేశంలో అధికారులు సెన్సారు చేయటం అనేది అంతగా వుండేదిగాదు. కాని బ్రిటిషు పత్రికలే ఆపనిని తమంతతాముగనే చేసెడివి. కొన్నిసంవత్సరాల క్రిందట, మాలవ్యా మొదలగు 20మంది భారతజాతీయ నాయకులు, భారత రాజకీయాశయముల వివరిస్తూ ఆంగ్లదేశము నందలి పత్రికల కొక ప్రకటన పంపగా, ఒక్కపత్రికయైనను ప్రకటింపలేదు. ఆంగ్లదేశములోకెల్ల పేరెన్నికగన్న ఒకానొకపత్రిక— ఆ ప్రకటనను అడ్వర్టైజుమెంటుగా, సొమ్ముపుచ్చుకొని ప్రకటించుటకుగూడ నిరాకరించింది. భారత జాతీయాశయములను, జాతీయ నాయకుల నిజమగు వైఖరిని బ్రిటిషుప్రజలకు తెలియనీయకుండా మరుగుపరచి యుంచడ ఆంగ్ల సామ్రాజ్యవాదులకు కొత్తగాదనడానికి ఈనిదర్శనం చాలు. అయితే, ఇచటి నిజపరిస్థితులు, కొంతఆలస్యంగా బ్రిటిష్ సామ్రాజ్యవాద నాయకులకు పత్రికాధిపతులకుఅయినా అపుడు దెలిసేవి, సెన్సారు అధికారులిపుడు, ఇచటి యథార్థపరిస్థితులను బ్రిటిషుప్రముఖులకూ పత్రికలకూ గూడ తెలియకుండ నిరోధిస్తున్నారు. అదే భేదం. రేనాల్డ్సుపత్రిక ఆగ్రహానికి ప్రస్తుత కారణం కూడా అదే.

ఈ సెన్సారు అధికారుల కష్టాలకు గురియైనది ఒక్క రెనాల్డ్సు న్యూస్ పత్రికావిలేఖరి, ఇతర విదేశీయ విలేఖరులు మాత్రమేకాదు, ఈ దేశమునందలి పత్రికల యెడల గూడ వారి కత్తెరలు అంతకంటె ఎక్కువగానే పని చేస్తున్నవి. కాంగ్రెసు నాయకురాలగు సరోజినీదేవిగారి సందర్భమున గావింపబడిన నిషేధపు ఉత్తరువులకంటె, దీని కితర నిదర్శనము లక్కరలేదు. సెన్సారు అధికారములను, దేశీయరాజకీయ వార్తలకును విమర్శలకును ఆ విధముగ వర్తింపజేయనియెడల, గత రెండు వత్సరములలో నీదేశమునందసంఖ్యాకములగు వార్తాపత్రికలు అధికారాగ్రహములకు గురియై సకల కష్టములకు లోను గావలసి వచ్చెడిదిగాదు.

కేవలము సంగ్రామ సమయమున, దేశరక్షణకు సంబంధించిన వార్తలు శత్రుల కందకుండ జూచుటకు మాత్రమే ఉద్దేశింపబడిన సెన్సారు అధికారములను, బ్రిటిషు ఇండియా అధికారులీరీతిగ, దేశీయ రాజకీయ వ్యవహారములకు వర్తింపజేయుట, అధికార దుర్వినియోగ మనుటకు సందియములేదు. నేటి రాజ్యాంగం ప్రకారం భారతదేశ పరిపాలనకు తుదిబాధ్యత, బ్రిటిషు ప్రజలపై నిలచియున్నది. ఇచటి స్థితిగతుల గురించి నిజము దెలిసికొననేగాని వారి బాధ్యతను సరిగ నిర్వహింపజాలరు. అందుచే వానిని యదాతథంగా ఆంగ్ల ప్రజలకు దెలియనియ్యడం ఇచటిఅధికారుల విధి. బ్రిటిషు ప్రజలకు ఇచటి నిజపరిస్థితులు దెలిసిన యెడల, రాజ్యాంగ ప్రతిష్ఠంభన నింతకాలము సాగనిచ్చి యుండెడి వారుగారు, బ్రిటనుకునను, భారతదేశమునకునుగల విభేదములు క్రమముగ అధికమగుచుండుటకు, రేనాల్డ్సు న్యూస్ వ్రాసినటుల, ఇచటి అధికారులు నిజపరిస్థితులను బ్రిటిషు ప్రజలకు దెలియనీయకుండ మరుగుపరచుచుండుటయే కారణమనుటకు సందియములేదు.

ఇట్టి సమయమున బ్రిటిషు వార్తాపత్రికల కర్తవ్యమేమి? ఈ దేశమునందలి రాజకీయ, సాంఘిక పరిస్థితుల గురించి యథార్థమును తెలిసికొనుటకు గల తమ హక్కును పాలించుకొనెదరా? లేక అధికార వర్గ నిర్ణయములకు తలయొగ్గి యూరకొనెదరా? బ్రిటిషు పత్రికలు ఏ మాత్రము పట్టుపట్టినను తమ హక్కుల నిలుపుకొనుట కష్టము గాదు. ఎంత బలవంతమైన బ్రిటిషు ప్రభుత్వ మైనను, ప్రజాభిప్రాయమునకు తలయొగ్గక తప్పదు. భారతదేశ యందలి అధికార వర్గము బ్రిటిషు ప్రభుత్వపు తాబేదారులే గాని స్వతంత్రులుగారు. కనుక, బ్రిటిషు పత్రికలు పట్టుపట్టుచో, ఇచటి సెన్సారు చర్యల మార్పించుట కష్టముగాదు. ఆంగ్ల పత్రికలీ విషయమున తమ ధర్మమును నిర్వహించుకొనని యెడల, ఇప్పటికే క్లిష్టమగుచున్న ఆంగ్ల-భారతసంబంధములు మరింత విషమమగుట నిశ్చయము. అట్టి స్థితికి తామే బాధ్యులమను విషయమును బ్రిటిషు పత్రికలు గుర్తింపవలసి యున్నది.

కలకత్తా, ఏప్రిల్ 25:
ఇటీవల ఘుల్నా జిల్లాబోర్డు ఎన్నికల సందర్భంలో (బెంగాలులో) అల్లరులు జరిగినవి. బెంగాల్ శాసనసభ డిప్యూటీ స్పీకర్ సయ్యద్ జలాలుద్దీన్ హాషేమీగారికి అరెస్టు వారంటు జారీచేయబడినది. వీరు డిప్యూటీ మేజస్ట్రీటు కోర్టుకు హాజరైనారు. పూచీకత్తు మీద విడుదల చేయబడినారు.

వైస్రాయితో
వర్తకుల సంప్రతింపు

బొంబాయి ప్రేలుడు నష్టపరిహారంవిషయమై

కేంద్రప్రభుత్వోద్యోగులపర్యటనం

బొంబాయి, ఏప్రిలు 25:
భారతీయవ్యాపారస్తులు బ్రిటిష్‌వ్యాపారస్తులు ఈరోజు ప్రభుత్వభవనానికి వెళ్లి వైస్రాయితో సంప్రదించారు. నష్టపరిహారం ఇచ్చేవిషయంలో ప్రభుత్వం వారి ఉద్దేశమేమిటో ప్రకటనపూర్వకంగా తెలియచేయవలసిందని వీరు వైస్రాయిని కోరినట్లు తెలుస్తున్నది. భారతవ్యాపారస్తులమండలి అధ్యక్షుడు ప్రాణ్‌లాల్ దేవకరణ్ నాంజీగారు చెప్పిన విషయాలన్నిటినీ వైస్రాయి శ్రద్ధగా విన్నారట. రేపుకు వెలుపలగా వున్న గిడ్డంగులలో 50 కోట్ల రూపాయలవరకు నష్టం ఏర్పడివుండుటుందని నాంజీగారు తెలుపుతున్నారు. రేపులోపరుకు దించేచోటను, పోర్టు ట్రస్టు గిడ్డంగులలోనూ మరొక 50 కోట్లవరకు నష్టం వుంటుందని ఆంచనా.

ప్రేలుడు పదార్థాలను తెచ్చే ఓడలు రేవులలోకి రావడానికి నిబంధనలు ఒప్పుకోవు. ఈ నిబంధనలు ప్రపంచంలోని అన్నిరేవులకు ఒకటే కాని, యుద్ధకారణంగా ఇండియా ప్రభుత్వం ఈ నిబంధనలను తొలగించివేసింది. ఇదే మాదిరిగా ఇతర రాజ్యాలు కూడాచేసిన మాట నిజం. కాని ఇతర రాజ్యం ప్రభుత్వాలు ఏదైనానష్టం ఏర్పడితే పరిహారం ఇవ్వడానికి పూచీపడినవి. ఇండియా ప్రభుత్వం మిత్రరాజ్యాల ప్రభుత్వాలు నష్టాన్ని కట్టివ్వాలని నాంజీగారు వైస్రాయిని కోరారని తెలుస్తున్నది. ప్రభుత్వం ఇదమిద్ధమైన విధానాన్ని అనుసరించకపోతే ఆర్థిక ప్రపంచంలో చిక్కులు ఏర్పడ వచ్చుననికూడా వీరు తెలిపారట.

సర్ మాన్ గ్వయర్‌గారి అధ్యక్షతకింద విచారణసంఘాన్ని స్థాపించవలసిందని కూడా నాంజీగారు కోరారని తెలుస్తున్నది.

నష్టపరిహారం ఎవరు ఇవ్వాలో ప్రభుత్వం తేల్చాలని యూరోపియన్ వర్తకులు కూడా కోరారు. బొంబాయి మేయర్ కూడా వైస్రాయిని కలుసుకొని, ఇందుకు మిత్రరాజ్యాలే నష్టపరిహారం ఇవ్వాలని చెప్పారు.

ఇండియా ప్రభుత్వ న్యాయశాఖ కార్యదర్శి, ఆర్థిక శాఖకు చెందిన సీనియర్ ఉద్యోగి విమానంలో బొంబాయి వచ్చి పరిస్థితిని ఆలోచిస్తున్నారు. వైస్రాయి ఢిల్లీకి వెళ్లేక ముందు ప్రమాద ప్రాంతంలో మరొకసారి పర్యటనం చేశాడు. ఇన్సూరెన్సు నిపుణుల ఉపసంఘం తమ నివేదికను అందజేశారు. (హిందూనుంచి)

బొంబాయి, ఏప్రిల్ 25:—
బొంబాయి నగరంలో ఏప్రిల్ 14-వ తేదీన ప్రేలుడు ప్రమాదం సంభవించినప్పుడు 40,000 టన్నులకు మించి ధాన్యం నష్టపడివుండవని తెలుస్తున్నది.

ఈవిధంగా నష్టపడిన ధాన్యపు నిల్వలను భర్తీచేయడానికి ఇండియా ప్రభుత్వం కొన్ని ఏర్పాట్లుచేసింది. ధాన్యం బొంబాయి చేరుతున్నది.

విచారణ సంఘాన్ని స్థాపించాలి

ఈ ప్రేలుడుప్రమాదానికి కారణమేమిటో విచారించడం అవసరమని మూడు ఢిల్లీ పత్రికలు సంపాదకీయాలలో వ్రాస్తున్నవి.

"నేషనల్ కాల్" పత్రిక ఈ క్రింది విషయాలను వ్రాసింది. "ఒకరిద్దరు హైకోర్టు న్యాయమూర్తులను, ముగ్గురు నల్గురు అనధికార ప్రముఖులనుకలిపి ఒక విచారణ సంఘాన్ని ఏర్పాటుచేయాలి. ఈ సంఘం స్వతంత్రంగాను, నిష్పక్షపాతంగాను విచారణ జరపాలి. ప్రేలుడు ప్రమాదంలో ఎంతమందికి అపాయాలు సంభవించినవో ఆస్తి నష్టపడినవారికీ, జీవనోపాధి పోయినవారికీ ఎంతెంత నష్టపరిహారం ఇవ్వవలసి వుంటుందో ఈ సంఘం నిర్ణయించవలసి వుంటుంది.

ఈ ప్రమాదానికి కారణమేమిటో కనిపెట్టడానికీ, ఇకమీద ఇట్టి ప్రమాదాలు సంభవించకుండా వుండడానికీ తగిన సలహాలు ఇవ్వడానికి మరొక స్వతంత్ర నిష్పక్షపాత విచారణసంఘాన్ని స్థాపించడం అవసరం. ఈ విచారణలు జరిగేలోపుగా నష్టపడినవారికి ఇతర బాధితులకు ఏ సహాయం అవసరమో దాన్ని సత్వరమే అందజేయాలి.

ముస్లింలీగ్ పత్రిక "డాన్" ఇలా వ్రాస్తున్నది

"బ్యాంకులు, ఇన్సూరెన్స్ కంపెనీలు, పోర్టుట్రస్టు బాధ్యత తమది కాదంటే తమదికాదని తోసివేస్తున్నవి. ఎంత నష్టం ఏర్పడిందో, ఎవరెవరి మీద ఎంతెంత బాధ్యత వుందో నిర్ణయించడానికి అవసరంగా ఒక ఎడ్‌హాక్ కమిటీని నియమించాలి. ఇంత విపరీతంగా ప్రేలుడు పదార్థాలను, ఇక్కడ కూడపెట్టిన "ఇండియన్ ఎక్స్‌ప్లాజివ్ సబ్‌స్టెన్సెస్ ఆక్టు"కు అనుగుణంగా వర్తించారా అని కూడా చూడాలి."

"హిందూస్థాన్ టైమ్స్" ఇలా వ్రాస్తున్నది.

"యుద్ధప్రమాద భేమీనిధానం క్రింద ఇండియా ప్రభుత్వానికి యిందులో ఎంత వరకు పూచీవుందో తెలియదు. ఇంత విపరీతమైన నష్టాన్ని ఒక్క ఇండియా ప్రభుత్వమే భరించలేదు. యుద్ధ నిర్వహణతో దానికి ప్రత్యక్ష సంబంధం వున్నది కాబట్టి బ్రిటిషు, అమెరికను ప్రభుత్వాలు సాధ్యమైనంతవరకు సహాయపడవలసి వుంటుంది. సమగ్రమైన విచారణకూడా సత్వరమే జరగాలి."

ఇండియాలో అధికార్ల తెరచాటు భాగవతం

సెన్సార్ పద్ధతిపై ఒక ఆంగ్లపత్రికలో వ్యాఖ్య

(ఒక ప్రత్యేక విలేఖరి)
లండను, ఏప్రిలు 25:
"ఇండియాలో సెన్సార్ నిబంధనలు అసాధ్యమై పోయినందుకల్ల మా విలేఖరి డి. వి. తామంకర్‌గారిని వెనుకకు పిలిపించుకున్నాము అంటూ 'రేనాల్డ్స్ న్యూస్' సంపాదకుడు ఇండియా సెన్సార్ విధానంపై ఇలా వ్యాఖ్యానించాడు: "సెన్సార్ చేసిన మా విలేఖరి సందేశాలను మచ్చుకు నాల్గింటిని తీసివేశాను. సెన్సార్ ఆక్షేపించిన మాటలలో పదింటలోమ్మిది మిలిటరీభద్రతకు ఏ మాత్రం భంగం కలిగించేవికావు.

"ఇండియాలో అధికారులకు గిట్టని ఏవిధమైన రాజకీయవ్యాఖ్యలు ఈ దేశంలోకి రాకూడదని అధికార్లు నిశ్చయించుకున్నట్లు దీనివల్ల సులభంగా తెలిసిపోతున్నది. తమపక్షాన ఇండియాలో జరిగే ధర్మకర్తృత్వ వ్యవహారాన్నిగూర్చి తెలుసుకోడానికి బ్రిటిష్‌ప్రజలకు హక్కున్నది. కాని సెన్సార్ అధికార్లు ఇండియా పరిస్థితిని సుతించిన ఒక్క ముక్కనుగూడా ఇండియానుండి దాటిపోనివ్వడం లేదు. ఇందువల్ల బ్రిటిష్‌ప్రజలకు, భారతప్రజలకు మధ్యగల వైమనస్యం అధికం కాగలదు.

"ఇండియాలో సెన్సార్ వ్యవహారం కేవలం రాజకీయమైన ఒక పొగతెరగా వుంటున్నది. ఆ తెరకావల ప్రజలు ఏ మనుకుంటున్నారో, ఏమని ప్రకటిస్తున్నారో స్వయంగా తెలుసుకోవడం అసాధ్యం."

వార్తా పత్రికలకు ఈసెన్ హోవర్ సేనాని సందేశం

వాషింగ్‌టన్, ఏప్రిల్ 25:
యూరోపు దండయాత్ర ప్రధాన సేనాని జనరలు ఈసెన్ హోవర్‌గారు పత్రికా ప్రతినిధుల సభలో ఒక సందేశ మొసగుతూ సేడిట్లు చెప్పిరి. ప్రజాభిప్రాయం మూలాన యుద్ధం గెలువవచ్చు. అది అన్ని సమయములలో నిజమే యగును. యూరోపు దండయాత్ర వార్తలు నిరాఘాటంగా ప్రకటింపబడుటకు నా సైనిక కార్యాలయం, తనతో డ్డాటు నొసగగలదు. యుద్ధనిలేఖరులు కూడా నా సిబ్బందిలోనివారనియే నేను భావిస్తున్నాను. రాయిటరు.

స్టాకుహోం, ఏప్రిలు 26:
స్వీడెను, డెన్మార్కులమధ్య రాకపోకలను ఆపుచేయు ఉత్తరువు సరాసరి బర్లినునుండివచ్చెనని నమ్ముచున్నారు. కోపన్‌హెగెను ప్రేలుళ్ళకు సంబంధించిన వార్తలను యితరులకు తెలియకుండా చేయుటయు, దేశభక్తులు స్వీడెనుకు తప్పించుకొని పోకుండ చేయుటయు ఈ ఉత్తరువు ఉద్దేశ్యమైయున్నది.

పక్షపాతమైన విచారణ కూడదని ఆయన అన్నారు. ఇక్కడ ఇండియాలో సెన్సార్ వ్యవహారం కేవలం రాజకీయమైన ఒక పొగతెరగా వుంటున్నది. ఆ తెరకావల ప్రజలు ఏ మనుకుంటున్నారో, ఏమని ప్రకటిస్తున్నారో స్వయంగా తెలుసుకోవడం అసాధ్యం."

ఇటలీలో గస్తీదళాల సంచలనం

ఇటలీ, ఏప్రిలు 25:
మిత్రసేనలు కొత్తగా ఎచ్చోట దాడి సాగింపనున్నదను సంగతి తెలిసికోటానికి కెసలింగ్ సేనాని పంపిన జర్మను పహారాదళాలను మిత్రసేనలు అన్నిచోట్ల ప్రతిఘటించి తిరుగగొట్టెను. అట్లేటాదక్షిణ సాంగ్రో నదిమీదుగా మిత్ర పహారాదళాలు మధ్యప్రదేశములో గల కొండలలోకి చాలా దూరము వెళ్లినవి. అయితే కొండలమయమైయున్న యీ ప్రదేశములో సరిగా సప్లయిలు అందజేయుటకు మార్గాలులేని కారణమున ఎవరేగాని ఒక దిట్టమైన రక్షణ శ్రేణిని నిలుపుకోలేకున్నారు.

రష్యాలో పెద్దమార్పేమీ లేదు

మాస్కో, ఏప్రిల్ 25:
ఏరంగంలోకూడా పెద్దమార్పేమీలేదని నేటిరాత్రి సోవియటు ప్రకటన దెలిపెను.

సెబాస్టపూలుపై తుది విజృంభణకు సమయము త్వరగా ఆసన్నమగుచున్నది, సోవియటు శతఘ్నులు వరుసగ 7 రోజులనుండి జర్మను రక్షణలను పిండిజేస్తూ ఉన్నకొద్దీ ప్రతిరోజు సోవియటు కాల్బలాలు కొత్త అనుకూల స్థానములను పొందగల్గుతున్నాయి.

జర్మనులు కాంస్టాంజాను ఖాళీచేస్తున్నారు

మాస్కో, ఏప్రిలు 25:
ఒడెస్సాకు పశ్చిమముగా 200 మైళ్ల దూరమునందు కాంస్టాంజా అను రుమేనియారేవును జర్మనులు ఖాళీచేయు ప్రారంభించారని ట్రడ్ అను వార్తాపత్రికలోని వార్త తెలుపుచున్నది. జర్మనులు తమ సప్లయిలను చేరవేయుటకు యీరేవుకుబదులుగా 80 మైళ్ళు ఆగ్నేయమునందే వార్నా అను బల్గేరియారేవును ఉపయోగింపదలచి యున్నారని ఆపత్రిక దెలుపుచున్నది. రాయిటర్.

అనంతపూరు జూదం కేసు
ముద్దాయిలు నిర్దోషులని తీర్పు

అనంతపూరు, ఏప్రిల్ 26:
అనంతపూరు పోలీసు సర్కిలు ఇన్‌స్పెక్టరు శ్రీ కే. మహానందిగారు 28-7-43 తేదీని అనంతగిరి పేరయ్య ఉరఫ్ పేరనార్య కవి అను నతనియింట్లో అకారణముగా దూరి ఆయింట్లో జూదంజరిగించనే నేరానికి పేరయ్యను, యింకా 11 మందిని అరెస్టు చేసి మదరాసు జూదపుచట్టం సెక్షను 12 క్రింద ఛార్జిషీటు తుదకు వారిని బెయిలుమీద వదిలెను. సర్కిలు ఇన్‌స్పెక్టరు తన యింట్లో ప్రవేశించి తన్ను అరెస్టుచేయడం అక్రమమనినీ ఆ చర్య నియమమై విచారణ చేయాలనినీ జిల్లా పోలీసు సూపరింటెండంటుకు పేరయ్య మరుసటి రోజున నోటీసు యిచ్చెను.

ఈ నోటీసు చేరగనే సర్కిలు ఇన్‌స్పెక్టరు ముద్దాయిలమీద తాను మొదటపెట్టిన సెక్షను మార్చి బెయిలు పొందటానికి వీలులేని వేరే ఛార్జి పెట్టెను. హైకోర్టు ఉత్తరువు అనుసరించి యీకేసు గుత్తి స్టేషనరీ మేజస్ట్రేటు కోర్టుకు మార్చబడెను. ఆ మేజిస్ట్రేటు ప్రాసిక్యూషను వాదనను సాక్ష్యమును విశ్వసింపక ముద్దాయిలు నిర్దోషులని ఎంచి అందరిని వదలివేసెను. పోలీసు సర్కిలు ఇన్‌స్పెక్టరుపై ఫిర్యాదు విచారణలో నున్నది. స్వ. వి.

కీ॥ శే॥ ఎ. ఎస్. వి. ఎస్.
అప్పారావునాయుడుగారు

కాకినాడ, ఏప్రిల్ 24:
విశాఖపట్నం వాస్తవ్యులు కీ॥ శే॥ అరకా వెంకటకృష్ణయ్యనాయుడుగారి కుమారుడు, ది బ. కొమ్మిరెడ్డి సూర్యనారాయణమూర్తినాయుడుగారి మేనల్లుడు శ్రీ ఎ. ఎస్. వి. ఎస్. అప్పారావు నాయుడుగారు బి. ఏ, (వయస్సు 43 ఏండ్లు) ఈ నెల 20 వ తేదీ రాత్రి విశాఖపట్నం కింగ్‌జార్జి హాస్పిటల్‌లో స్వర్గస్థులైరి. (స్వ వి.)

ఆంధ్రవిశ్వవిద్యాలయం
బి. ఇడి పరీక్షా ఫలితాలు

గుంటూరు, ఏప్రిల్ 24:
ఇటీవల జరిగిన బి. ఇడి పరీక్షయందు క్రింది నెంబర్లవారు తుత్తీర్ణులైరి.
రెండవ తరగతి:—1 3 8 14 52 55 82 85 93 94.
మూడవ తరగతి:—2 4 5 6 7 9 10 11 17 18 19 20 24 25 26 27 29 30 31 32 33 34 35 36 37 38 39 40 41 42 43 44 45 46 48 49 56 58 59 60 61 62 65 67 69 73 74 75 76 77 78 79 80 81 84 86 87 88 89 90 91 92 95 96 97 98 100 101 105 106.
వ్రాతపరీక్ష మాత్రం
15 21 28 53 57 65 68.
ప్రాక్టికలులో మాత్రం
12 13 16 50 51 63 64 70 99.

సర్ అల్లాడిగారి చిత్రపటావిష్కరణ
సర్ ముత్తా ప్రశంస

చెన్నపురి, ఏప్రిల్ 26
సర్ అల్లాడి కృష్ణస్వామి న్యాయశాస్త్ర పాండితి ఆఖండ భారతఖ్యాతిగాంచింది. ఆయన 'న్యాయశాస్త్ర సరస్వతి, అంటే అతిశయోక్తి కాదు. న్యాయవాద శిఖామణి అని వాసికాంచిన కృష్ణస్వామి ప్రజాహితకార్యాల్లో ఇతోధికంగా పాల్గొని దేశభక్తుడుగా గూడా భావితరాలవారిచే కీర్తింపబడాలి అని నా అభిలాష' అని సర్ ముత్తా వెంకట సుబ్బారావుగారు నిన్న సాయంత్రము మదరాసు హైకోర్టు అడ్వొకేట్స్ అసోసియేషనులో షష్టిపూర్తి సంఘం వారు బహూకరించిన సర్ అల్లాడి చిత్రపటాన్ని ఆవిష్కరిస్తూ చెప్పారు శ్రీట ఆర్. వెంకట్రామశాస్త్రిగారు అధ్యక్షత వహించారు.

శ్రీ వింజమూరి గోవిందరాజాచారిగారు అల్లాడి షష్టిపూర్తి సంఘంవారు 60 మంది నుండి రూ. 18 వేలు ప్రోగుచేశారనీ 10 వేలు న్యాయశాస్త్ర అధ్యయన పరులకు ప్రత్యేకంచారనీ చెప్పారు.

సర్. ముత్తా వెంకటసుబ్బారావుగారు చిత్రాన్ని ఆవిష్కరిస్తూ ఇలా చెప్పారు.

సర్. అల్లాడి చిత్రంపై తనదృష్టిని యావత్తూ లగ్నంచేసి చేమకూర సత్యనారాయణగారు చిత్రాన్ని జీవకళ పుట్టిపడేటట్లు అద్భుతంగా చిత్రించారు సర్ అల్లాడి ప్రతిభ, నిష్పక్షపాతధారంధర్యము పాండితీ ప్రస్తి అనుపమ మని అందరూ అంగీకరించిందే, స్వశక్తిపల్ల అలసట ఎరుగని శ్రమవల్ల అద్భుతమైన వాదనా పటిమ వల్ల ఆయనపైకి వచ్చాడు. న్యాయ మూర్తుల ఇంగితాన్నెరిగి వర్తించేవాడు. సర్ వరదాచారి, సర్ అల్లాడిగారలవంటి మణిపూసలవల్లనే మద్రాసు న్యాయవాదుల ఖ్యాతి జగద్విఖ్యాతినందింది ఆయనవాదన అంతఆడంబరంగా కనిపించకపోయినా దెబ్బపైదెబ్బ కొట్టినట్లు వుంటుంది. క్రిందికోర్టుల్లో అయితే తనకుఅనుకూలంగా వాతావరణం లేకపోతే ఒకోకపుడు కోర్టువారికి నేచెప్పేది ఏమి బోధపడ నట్లుండే, అని దబాయించి నెగ్గేవాడు. మరికొన్నిచోట్ల గుడ్లు వురిమేవాడు. నా పైగూడా ఆ అస్త్రాన్ని ప్రయోగించాడుగాని పారలేదు (నవ్వు) అల్లాంటి న్యాయవాదులువుంటే న్యాయమూర్తులుగూడా గణ్యమైన తీర్పులు చెప్పవచ్చు. న్యాయవాదినిపూరక కసరి మాటలాడ నివ్వని న్యాయమూర్తులు కొందరున్నారు. వారాపదనికి అవర్తులంటాను. న్యాయవాదికి న్యాయమూర్తికి సౌహార్దత, సామనస్యం అవశ్యం అల్లాడికి మంచి విగ్రహస్ఫూర్తి లేకపోయినా, స్ఫురద్రూపిగాకపోయినా, అనర్గళ వాగ్ధోరి అలవడకపోయినా అనిరళ పాండితీ గరిమల్ల అచంచలమైన దీక్షవల్ల అద్వితీయమైన పట్టుదలవల్ల అడ్వొకేట్ జనరల్ పదవి నలంకరించిన వారిలో మిన్నయై వన్నెకెక్కి న్యాయవాదుల కందరికి ఆదర్శపురుషుడయ్యాడు.

పూండి రిజర్వాయరు నామకరణం

మదరాసు మేయరు డా॥ నియంతుల్లాగారు, పూండి రిజర్వాయరుకి ప్రస్తుత గవర్నరు పేరన "హోపు రిజర్వాయరు" అని నామకరణం చేయగోరుచు, ఒక నోటీసు సభ్యులందరికి పంపిరి గవర్నరుగారు యీ రిజర్వాయరు విషయమున చాల శ్రద్ధ వహించుటచేతనే అది త్వరగ పూర్తి అయినదనియు, అందుచే వారి పేరుపెట్టుట ఉచితమనియు తెలిపిరి. 1943 నవంబరులో కార్పొరేషను స

భారత వైమానికదళమునకు వెంటనే కావలెను

INDIA'S AIR FORCE URGENTLY NEEDS

CLERKS and EQUIPMENT assistants

గుమాస్తాలు, యెక్విప్ మెంట్ అసిస్టెంటులు

ఇవి, జీవనోపాధికి మంచి అవకాశములు గల గోజులు. మీరు 18 మొదలు 38 ఏండ్ల వయస్సులోపుగలవారై, మెట్రిక్యులేషన్‌గాని దానికి సమానముగాగాని విద్య పొందియున్నయెడల భారత వైమానికదళములో, గుమాస్తా ఉద్యోగమునకుగాని, యెక్విప్ మెంటు అసిస్టెంటు పనికిగాని, వెంటనే దరఖాస్తు పెట్టుకొనుడు. మొదటితరగతి తక్కీదువలని లాభమును పొందుడు. మీ భవిష్యజ్జీవనోపాధికి అక్షరక్షువచ్చు మంచి విజ్ఞానమును సంపాదించుకొనుడు.

ప్రారంభమున తర్ఫీదుకాలములో మీకు నెలకు రు 65/-లు యివ్వబడును.

మంచి జీతముతోపాటు, మీకు, ఉచితముగా గుడ్డలు, పుష్టికరమైన ఆహారము, మంచి వైద్యసహాయము, ధారాళమయిన సౌకర్యములు, కన్సెషనులు యివ్వబడును. మీకు శలవులుమీద పోయినపుడు, ఉచితముగా ప్రయాణపు వారంటు మంజూరు చేయబడును.

ప్రమోషను, తదనుగుణముగా, జీతములో హెచ్చింపు, మెదలైనవి, పనిలోని మీ శక్తిసామర్థ్యములపై ఆధారపడియుండును భారత వైమానికదళమువారు, తమ ఆఫీసరులనునూతికి నలభైమందిని ర్యాంకులలో నుండి పెలెక్టుచేయుదురు. నాయకత్వమున కుండవలసిన లక్షణములు, యెల్లప్పుడు మంచి శక్తిసామర్థ్యములు, కలిగియున్న ప్రతివ్యక్తియు, కమిషన్ పోందా పొందుటకు అవకాశము కలదు.

పైన తెలిపిన విద్యాప్రమాణము మీరు కలిగియుండి, దేహదార్ఢ్యము పొందియున్నయెడల, భారత వైమానికదళములో, గుమాస్తా ఉద్యోగమునకుగాని, యెక్విప్ మెంటు అసిస్టెంటు పనికిగాని వెంటనే దరఖాస్తు పెట్టుకొనుడు.

యువకులకు సరియైనది ఐ.ఏ.ఎఫ్.

service of youth I·A·F

దిగువ తెలిపిన జాబితాలో ఏ రిక్రూటింగు ఆఫీసుకైనా వ్రాసికొనుడు.

దక్షిణపు యేరియా

కుబ్బాక్ రోడ్,
బెంగుళూరు.

వుడుప్పేట లైన్సు,
మౌంట్‌రోడ్ పోస్టాఫీసు, మద్రాసు.

అవనాసిరోడ్,
కోయంబత్తూరు.

మధురరోడ్,
తిరుచునాపల్లి.

భారత్ బిల్డింగ్,
సైక్వేస్టేషన్‌రోడ్, తిరువేంద్రం

"సోరాబ్ మేనర్",
బందరురోడ్, బెజవాడ.

శ్రీరామవర్మ క్లబ్ బిల్డింగ్సు,
యెర్నాకులం.

లివరజన్

లివరు వ్యాధులన్నిటికి

లివర్జన్ తయారుచేయు విధానము ఏళ్లతరబడి ఓపికతో పరిశోధన, జాగ్రత్తగా రోగులపైన ప్రయోగించుట జరిగిన పిమ్మట లోపరహితముగా చేయబడినది. తరతరాలుగా లివరుకు బలమునిచ్చుటకు శ్రేష్ఠమయినదిగా నిర్ణయించబడిన దేశీయ ఓషధులను, బి. పి. లో లివరుకు ఉత్తేజము నిచ్చునట్టివియు పిత్తరసమును బయలు వెడలించునట్టివియు అయిన మందులను శాస్త్రీయముగ చేర్చుటవలన అన్నివిధములయిన లివరు జబ్బులను పోగొట్టు ఈ అపోషధ ఔషధము తయారయినది. లివర్జన్ మలబద్ధకమును పోగొట్టును; జీర్ణశక్తిని బాగా వృద్ధిచేయును; లివరుయొక్క ఒత్తిడిని తగ్గించును.

స్టాండర్డ్

పార్మసూటికల్ వర్క్సు లిమిటెడ్, కలకత్తా.

SPK 24 TG.

స్టాండర్డు ఫార్మస్యూటికల్ వర్క్సు లిమిటెడ్, డిపో,
114, సైనియప్పనాయక్ వీధి, పి. టి. మద్రాసు.

రాష్ట్రవార్తలు

(మా విలేఖరుల వద్దనుండి)

నెల్లూరు

ఏప్రిల్ 23: నెల్లూరులో పోలీసువారు సెలూరు పెద్దబజారులో సోదాచూచి 600 చీట్లు ప్యాకీలను తీసుకొనిపోయిరి.

బెజవాడ

ఏప్రిల్ 22: బెజవాడలో ఇంటెలిజన్సు ఆఫీసరుగా పరిచేసిన జి. యస్. టి. దాసుగారి కుమార్తె చి॥ సౌ॥ శాంతాలక్ష్మిని బరంపురం కాపురస్తులగు యల్. యల్. యస్. స్వామి పంతులుగారి కుమారుడు రమణమూర్తిగారికి ఇచ్చి అతివైభవముగా బెజవాడలో వివాహము జరిపిరి.

రాజమహేంద్రవరము

ఏప్రిల్ 20: ఏప్రిల్ 17 వ తేదిని, గౌతమీ గ్రంథాలయములో శ్రీ తల్లావఝుల శివశంకర శాస్త్రిగారి ఆధిపత్యమున సాధనసమితి ప్రారంభోత్సవము జరిగెను.

ఏప్రిల్ 23: శ్రీ విస్సా అప్పారావు పంతులుగారి షష్టిపూర్తి సందర్భమున ఏప్రిలు 21 వ తేదిని, శ్రీరామకృష్ణ సేవాసమితిలో, వెయ్యిమంది బీదలకు అన్నదానము జరిగెను.

బళ్లారి

ఏప్రిల్ 21: బాలకవి విద్వాన్ కృష్ణి వెంకటశేషయ్యగారు, 32 వ ఏట, ఉదరరోగముచే, స్థానిక ప్రభుత్వాసుపత్రిలో అకాలమరణము నొందిరని తెల్పుటకు చింతించుచున్నాను.

రేపల్లె

ఏప్రిల్ 17: యీ రోజున స్థానిక వైద్యాలయ ఆవరణమునందు గోగినేని గోపాలరావుగారి యీ జమాన్యమున క్రొత్తగా నిర్మింపబడిన ప్రసూతి వైద్యాలయ ప్రారంభోత్సవము శ్రీమతి టి. భాస్కరరావునాయుడుగారి (జిల్లా కలెక్టరుగారి సతీమణి) చే జరుపబడినది.

కొవ్వూరు

ఏప్రిల్ 20: ఈశట్టణ దర్జీ సంఘస్థులు నాశం పైడయ్యగారు శరీరరుగ్మతచేత స్వగృహమందు 38 వ యేటను నిన్నటి రోజున స్వర్గస్థులయినందున దర్జీ పనివారలున్నూ, బట్టలకొట్లున్నూ యీరోజున పనిమానివేసి హరతాళము జరిపిరి.

నర్సారావుపేట

ఏప్రిల్ 17: స్థానిక తపాల ఆఫీసు సంఘమువారి అధ్వర్యమున గడచిన ఆదివారమున యీపట్టణమున ప్రేమలీల నాటకము ప్రదర్శింపబడి రూ 800 వసూలు పరచి ఇండియన్ రెడ్ క్రాసు సంఘమునకు పంపబడినది.

ప్రొద్దుటూరు

ఏప్రిల్ 19: 17 వ తేదీన యక్సైజ్ ఇన్స్పెక్టరు శేషగిరిగారు వారి సిబ్బందితో ఇక్కడికి 10 మైళ్ల దూరములో వుండు పర్లపాడు గ్రామమునకు వెళ్లి అక్కడ సుమారు 1200 గాలనుల "వాషు" మరియు, దొంగసారాయి కాచుటకు సంబంధించిన సామానులు పట్టుకొనిరి. 21 మందిని కూడ అరెస్టుచేసిరి.

హిందూపురము

ఏప్రిల్ 22:-కొడికొండ గ్రామవాస్తవ్యులు శ్రీ మేడిమి వెంకట శ్యానుయ్య శ్రేష్ఠిగారి మనుమరాలు చి॥ శ్రీమతి సుబ్బరత్నమ్మకును, హిందూపురం వాస్తవ్యులు శ్రీ కట్టా తిప్పయ్య శ్రేష్ఠిగారి కుమారుడు శ్రీ కె. టి. సూర్య నారాయణయ్య శ్రేష్ఠికిని కొడికొండ గ్రామమున ఈవారములో వివాహము జరిగినది.

జమ్మలమడుగు

ఏప్రిల్ 20: జమ్మలమడుగు పట్టణములో 33 సం॥లుగ పోస్టుమాన్ వృత్తిలో పనిచేసి పౌరులయొక్క ఆదరణపొందిన శ్రీ యస్. నబీసాహెబుగారు ఉద్యోగం విరమించుసందర్భమున ఆయనయెడగల అభిమానమును వెలిబుచ్చుటకై పుర పౌరులు మిచిల్ పార్కులో ఒక బహిరంగసభ గావించి శ్రీ నబీసాహెబ్‌గారి సేవను కొనియాడిరి. బోర్డు మిడిల్ స్కూలు హెడ్ మాస్టరుగారైన శ్రీ బి. అశ్వత్థరావుగారు అధ్యక్షత వహించిరి.

హుగూసపేట

ఏప్రిల్ 15: ఇచ్చట మునిసిపల్ కమీషనరుగా వుండు శ్రీయం. సీతారామస్వామిగారు సదివాడ మునిసిపాలిటీకి బదలీ చేయబడియుండుసందర్భమున వారిని శ్లాఘించుచు మునిసిపలుసంఘములో ఒక తీర్మానము గావించబడెను. ఇచ్చట ఇదివరలో తాడిపత్రి మునిసిపల్ కమీషనరుగా వుండి ప్రకృతము ఫిల్లీయందున యుద్ధసంబంధపుశాఖయందు పనిచేయుచుండు జనాబ్ అమీర్ అలీసాహెబుగారిని కమీషనరుగా నియోగించియున్నారు.

కర్నూలు మునిసిపలు సంఘం

కర్నూలు, ఏప్రిలు 21: మున్సిపల్ యిలాఖాలో సిమెంటు రోడ్ల విస్తరణమునుయెక్కువచేయుటకును అందు కొరకు ప్రభుత్వమువారిని రూ. 40,000/- అప్పు అడుగుటకును మరియు, డైసిల్ ఆయిల్‌ను రూ 20,000/- లకు కొనుటకును యీ ఆర్థిక సంవత్సరములో తీర్పుటకును తీర్మానించిరి.

60 వ సంవత్సరపు వార్షికోత్సవమునకుగాను యింతకు పూర్వం యా 1000/- కౌన్సిలువారు మంజూరుచేసియున్న దానిపై మదరాసు లోకల్ ఫండు యిన్‌స్పెక్టరుగారు మున్సిపల్ కౌన్సిలువారు యింత వ్యయముచేయక యింక కొంచము పైకము తగ్గించరాదా అని యడిగినందులకు కౌన్సిలువారు నిన్న చర్చించి తగు సమాధానము యిచ్చుటకు అధ్యక్షునికి అధికారము నిచ్చిరి.

సర్పావరం

ఏప్రిల్ 23: నిన్న శారదాత్రిపు ఇన్‌స్టిట్యూటులో సైలరోన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయులు శ్రీ పి. నరసింహారావుగారి అధ్యక్షతనుపభజరిగెన. తాలూకా ట్వెన్ అట్టన్ ఆఫ్ సిలేమను పరీక్షలో ఉత్తీర్ణులయిన విద్యార్థులకు, రజతపతకములు యోగ్యతాపత్రములు యొసంగబడెను. సభానంతరమున సభ్యులకు తేనీటివిందు గావింపబడెను. స్వ. వి.

తాడిపత్రి

ఏప్రెలు 17: 16-4-44 తేదీన యీ గ్రామములో శ్రీ ప్రేమకళాసంఘమువారు స్థానిక తహశీల్దారుగా వైన శ్రీ వై. పిచ్చిరెడ్డిగారి అధ్యక్షతక్రింద రెడ్ క్రాసు ఫండుకుగాను, "మనుసేవ" అను నాటకమును ప్రదర్శించిరి.

సీతారాంపురం

ఏప్రిలు 19: యీనెల 15 వ తేదీని యీ గ్రామంలో దిరంగారాయ కోఆపరేటివ్ స్టోర్సు శ్రీ పి. సూర్యనారాయణరావుగారి అధ్యక్షతను జరిగిన గొప్ప బహిరంగసభలో కేంద్రశాసనసభా సభ్యులు శ్రీయుత కె. యస్. గుప్తాగారి చే ప్రారంభోత్సవము జరుపబడెను. శ్రీ ఆర్. వి. సీతారామస్వామిగారు ఆస్టోర్సు అధ్యక్షులు.

ఇందుపూరు

ఏప్రిలు 17: నిన్నటిదినం ఈ గ్రామంలో ప్రథమ మహిళా సభ శ్రీమతి పి. సూర్యాంబగారి అధ్యక్షతను జరిగినది. గ్రామంలోని స్త్రీలు వివిధజాతులకు చేరిన వారు 150 మంది సభకువచ్చిరి. నూతన సంవత్సరానికి ఈ క్రింది కౌర్యవర్గం ఎన్నుకోబడెను. శ్రీమతి నూతలపాటి యశోదమ్మగారు (అధ్యక్షురాలు) యేలూరు రామసుబ్బమ్మగారు (కార్యదర్శిని) డి. శ్రీదేవమ్మ అ. రంగమ్మ, విస్సారత్నమ్మ, కొనగల్ల శేషమ్మగార్లు సభ్యులు.

బరంపురం

ఏప్రిలు 21: నిన్న సాయంత్రం గంజాంజిల్లా పబ్లిక్‌రిలేషన్సు కమిటీ శ్రీ ఎస్. ఎం. హుసాన్, ఐ. పి. ఎస్. గారి అధ్యక్షతక్రింద సమావేశమైంది.

వైనానుండి గంజాం సహాయం నిమిత్తం పంపబడిన 2000 రూపాయలు ప్రస్తుతం ఖర్చు జేయకుండా ఉంచడానికి, రెడ్ క్రాస్ వారుపంపిన 500 రూపాయల బట్టలు మందులు కొని బీదవారి కిచ్చుటకు తీర్మానించబడింది.

చోడవరం

ఏప్రిలు 17: స్థానిక, జవ్వారిహాలు, నిర్మాణమునకు, ముఖ్యకారణభూతులగు శ్రీ సి. నరసింహాచార్యులు, (ప్రస్తుతం కాకినాడ సబుజడ్జి) గారి ఛాయాచిత్రమును, జవ్వారిహాలులో యీ నెల 16 తేది సాయంత్రం, చోడవరం జిల్లామున్సబుగారగు శ్రీ యం. ఈవన్ బి.ఏ బి.ఎల్. గారు బహిర్గతమొనర్చిరి. అల్పాహారవిందు అనంతరము పలువురు శ్రీ నరసింహాచార్యుల వారి గుణాతిశయములను, హాలునిర్మాణమునకు వారొనర్చిన సేవనుగూర్చి, ప్రశంసించిరి.

కాకినాడ

ఏప్రిల్ 24: బెంగాలు క్షామ, రాయలసీమ క్షామనివారణనిధికి ధనము సమకూర్చే నిమిత్తం నిన్న మధ్యాహ్నం కాకినాడ మినర్వాహాలులో కొన్ని రమ్యమైన యుద్ధ ఫిల్మ్‌లు ప్రదర్శించిరి. రు 350/-లు వసూలయ్యెను. ఈ సొమ్ము బెంగాలు పిల్సు రిలీఫ్ కమిటీకి, అనంతపురం క్షామనివారణ కమిటీకి పంపబడును.

శ్రీ పైండా శ్రీరామకృష్ణయ్య జమీందారువారి యధ్యక్షతక్రింద నిన్న సాయంత్రము శ్రీ కాకినాడ విద్యార్థినీ సమాజ, మహిళావిద్యాలయ, పిఠాపురం వారి, రాజ్యలక్ష్మి పుస్తకభాండాగార 30 వ వార్షికోత్సవము సమాజభవనమున జయప్రదముగా జరుపబడెను. అనేకవినోదములు వస్తుప్రదర్శనముచూపబడెను. (స్వ.వి.)

క్షత్రియులు స్వధర్మము ననుసరింపవలెను

29 వ రాజపుత్ర సమ్మేళనము

శ్రీ విక్రమదేవవర్మగారి అధ్యక్షోపన్యాసం

తణుకు, ఏప్రిల్ 26:

జయపురంమహారాజు లగు శ్రీ విక్రమదేవవర్మగారు నేడిచట ప్రారంభమైన రాజపుత్రసమ్మేళనమునకు అధ్యక్షత వహించుచు నిటులు నుడివిరి.

"ఈ సమ్మేళనముయొక్క యధ్యక్షపీఠమును రెండవమారు నాకు నొసంగినందులకు నా ధన్యవాదములను గొనుడు.

జగదీశుండు నరసృష్టి నొనర్చినప్పుడె తదీయ క్షేమాభివృద్ధికొఱకు నాలుగుధర్మములను సృజించెను. ఆ ధర్మములకుఁ తన గుణకర్మనిర్ణయము భారతభూమియందు విశదీకరింపంబడెను. దేశసంరక్షకులును ధర్మప్రవర్తకులు నగువారు "క్షత్ర" లేక "క్షత్రియ"నామ మొందిరి. దేశధర్మపాలనముకొఱకు నావశ్యకములగు కర్మములె కాక అధ్యాపనమును, యాజనమును, బ్రతిగ్రహమును దక్కఁదక్కిన బ్రాహ్మణకర్మములు క్షత్రియులకు విహితములు.

కనుక బ్రాహ్మణవృత్తులందు నిషేధింపబడిన "నశ్యవృత్త్యా కదాచన" యను విధి క్షత్రియుల పక్షమునఁగూడ వర్తించును. వారి ప్రధానవృత్తి "శస్త్రాస్త్రభృత్త్వం క్షత్రియస్య" అని మనువు నిర్ణయించెను. క్షత్రియులు రెండవకులమువారయినను, నిజకర్మములవలన సకల జనగౌరవపాత్రులయి యుండిరి. ప్రపంచము పరివర్తనశీలము. కనుక వారి గౌరవమును మాఱెను. "క్షత్రమే మంటిపోయిరి క్షత్రియవీరు లియ్యెడన్."

నందుని పరిపాలన మంతమగువఱకును క్షత్రియప్రభ ప్రకాశించుచుండి మౌర్యపుత్రుఁడయిన చంద్రగుప్తుని పాలనమునుండి దానికి మాలిన్యము ప్రాప్తించెను. కనుకనే "నందాంతం క్షత్రియబలమ్" అను వాక్యముద్ధరించి కొంతకాలమున కది "నందాంతం క్షత్రియకులమ్"గా మాఱెను. మహాశయులారా! నిజనందనులతోడనె నందుఁడు మ్రందినతోడనె క్షత్రియు లందఱును సహగమనము చేసిరా? లేక నశించిరా? తన్నాశము ప్రమాణశూన్యముగదా! అట్లయ్యును గొందఱు పండితంమన్యులు మౌఢ్యవాక్యమునె పరమప్రమాణముగా గ్రహించి, యిప్పుడు భారతము క్షత్రియశూన్యమని చెప్పిరి. ఎంత సాహసము!

ఎవ తేమన్నను మనము పరపక్షనేయక పూర్వగౌరవమును సంపాదించుటకుఁ బ్రయత్నించుటయె మనకుఁ గర్తవ్యము. తత్ప్రయత్నం వర్తమానకాలానుకూలమయి యుండవలెను. పూర్వాచారముల నజ్ఞానమూలకము లని త్రోసివేయరాదు; ఇప్పటి నవీనాచారములను సమంజసములని గ్రహింపయత్నింపరాదు. ఆచారమును మార్చుకొనవలసివచ్చినపుడు లెస్సగా చర్చించి యుక్తమగునానె యవలంబింపవలెను. అనుకరణము స్వాభావిక మగుటవలన సుజనులనే యనుకరింపవలెను. ఆముష్మికజ్ఞానము సెకాక, సామ్యమగునంతవఱకు లౌకికశాస్త్రజ్ఞానమును సంపాదింపవలెను. పరాపేక్షలేక స్వశక్తిచేతనె జీవనము జరుపవలెను. సత్యశౌచాదిగుణములను కలిగియుండవలెను. "సంఘే శక్తిః కలియుగే" అని యుండుటవలన మనము సాంఘికుల మయి మెలఁగవలెను.

సన్మానపత్రము

రాజపుత్రసమాజమువారి సందర్భమున శ్రీ జయపురమహారాజులుంగారికి సన్మానపత్రము సమర్పించిరి.

పూవువలె లావణ్యమైనది

స్నోరీస్నో, స్నోరీకోల్డు క్రీం శరీరమును పుష్పమువలె నాజూకుగా నుంచునని చాలకాలం నుంచి ప్రసిద్ధిబడిసింది. ఇపుడు వాటిని వివేచనా పరులందరును సౌందర్య ప్రవృద్ధికి విశేషముగా వాడుతున్నారు. పగలు రాత్రి విడువకుండ స్నోరీస్నో, స్నోరీ క్రీములను వాడండి.

FLORY LIMITED

P. B. No. 875, BOMBAY.

చెన్నరాజధానికి డిస్ట్రిబ్యూటర్లు
సౌత్ ఇండియా యేజన్సీలు:
117, ఆర్మీనియన్ వీధి, మద్రాసు.

ఆంధ్రదేశమున రోగులందరకు

సంపూర్ణారోగ్యంకలుగుతుందనే ధైర్యం యిదిగో!

సాహిత్యోపాధ్యాయ, కవిరాజ, శ్రీ రాజాని కాంతో విశ్వాస్, వైద్యశాస్త్రి, కవిభూషణగారు, (గవర్నమెంటు రిజిస్ట్రేషన్ నెం. 6001, కలకత్తా) బెంగాలులో సుప్రసిద్ధ ఆయుర్వేద వైద్యులు, అందరికి ఉచితంగా వైద్యసలహా యివ్వటానికి ఆంధ్రదేశంలో సంచారం చేస్తున్నారు. వారి సంచార కార్యక్రమము యీదిగువ తెలుపబడినది.

సంప్రదించు వేళలు: ఉ॥ గం. 8-30 నుంచి గం. 11-30 వరకు మ॥ గం. 4- నుంచి సా॥ గం. 6- ల వరకు.

28-4-44, 29-4-44	బెజవాడ	వెంకటరమణ మెడికల్‌హాల్, పార్కురోడ్డు
1-5-44, 2-5-44	గుంటూరు	లక్ష్మీ మెడికల్ స్టోర్సు పట్టం బజారు.

కవిరాజ విశ్వాస్‌గారి సలహాపైన సాధన ఔషధాలయవారి శ్రేష్ఠమైన ఆయుర్వేద ఔషధాలను వాడిన మీకు తప్పక నయమగును.



సాధన ఔషధాలయపు అధ్యక్షులు:
డాక్టరు జోగీశ్ చంద్రఘోష్, ఎం ఏ., ఆయుర్వేద శాస్త్రి, ఎఫ్. సి. ఎస్. (లండన్), ఎం. సి. ఎస్. (అమెరికా) యిదివరలో భగల్‌పూరు కళాశాలలో కెమిస్ట్రీ ప్రొఫెసరు.

సాధనఔషధాలయ, ఢక్కా

మదరాసురాష్ట్రమును, సంస్థానములకు సోల్ ఏజంట్లు

శ్రీనివాస మెడికల్ అండ్ ఫ్యాన్సీ మార్టు,

రేపల్లె, (గుంటూరు జిల్లా).

Madras Branch : 31-A, General Patters Road, Mount Road

వంటసమస్యలన్నీ తీర్చటానికి.....

వచ్చినది

కామధేను

వనస్పతి

సరి అయిన ఉడుపు రావడానికి తగిన వేడి నివ్వగల లక్షణాలు కలిగి, చెమ్మలేని వంట సాధనం ఇప్పటికి లభించింది కామధేనులో వాసనలేదు—ఆహార పదార్థాల సహజమయిన వాసనను కాపాడుతుంది ఇది చాలా శుభ్రమయినది, చేతితో తాకబడదు. 4 గ్యాలనులు, 10 పౌనులు, 5 పౌనులు టిన్నులలో సీలువేయబడి అమ్మబడుతుంది సేయికన్నా చెన్నకన్నా చౌక, అయినా, కొనగోలు, పదార్థాలకు రుచిని కలిగించడంలో వాటి కేమీ తీసిపోదు.

తయారుచేయువారు:
మెట్టూరు కెమికల్ అండ్ ఇండస్ట్రియల్ కార్పొరేషన్ లిమిటెడ్
మెట్టూరుడాం — దక్షిణ ఇండియా

KVK 1 TG.

మేనేజింగు ఏజంట్లు:—శేషసాయి బ్రదర్సు లిమిటెడ్, తిరుచినాపల్లి
సోల్ సెల్లింగు ఏజంట్లు: ఎట్లెక్ ఇండస్ట్రియల్ డిస్ట్రిబ్యూటర్సు లిమిటెడ్,
120 ఆర్మీనియన్ వీధి, మదరాసు.

గరిష్ట బహుమానము రు. 1 000.
మెగ్నో లైఫ్ పిల్సు అనేకరోజులుగా నిరిచి పోయిన ఋతుస్రావమును ఒక్కేదినములో చక్కబరచును. వెల రూ. 5-8-0 మెగ్నో లైఫ్ స్పెషల్ ఋతుస్రావమును వెంటనే చేయగల శక్తిగలది వెల రూ. 12-4-0 గ్యారంటీ: సాంబ: 2 సం॥ తాత్కాలికముగా గర్భనిరోధానికి గొప్ప దాషధము. వెల రు. 5-4-0. నిరంతర గర్భనిరోధ మునకు రు. 10-4. పిల్లవల్ల గుణములేదని నిరూపించుదారికి రూ. 1000 బహుమానము.
KAVIRAJ L. SINGHA, (A.P.M.)
Gawalmandi. LAHORE. 3 2-91)

కుష్ఠు, బొల్లి వైగెరా
మేహమచ్చలు, సెగ, సవాయివ్యాధులకు గ్యారంటీ చికిత్స: క్యాటలాగు ఉచితము. జి. వి. రెడ్డి, ప్రొప్రయిటరు, బి. రెడ్డి & కో. (రిజిస్టర్డు) గోపాలపురం, తూ॥ గోదావరి జిల్లా

DIAMOND READY DYERS
Dye your clothes at home at cheap cost in eleven facts and shining colours. Sold everywhere. Agents wanted at all important towns.
DIAMOND SOAP CO. Bombay No 4

4254

ఆంధ్ర ఇన్సూరెన్స్ కంపెనీ లిమిటెడ్
హెడ్ ఆఫీసు: మచిలీపట్టణము.
1943 లో వ్యాపారము 54½ లక్షలు
అమలులోనున్న వ్యాపారము 2¼ కోట్లు
అప్పులు 55 లక్షలు
ఒప్పులు 12%
తక్కువ ప్రీమియములకు. సత్వరము డైయిములు చెల్లించుటకు, లాభదాయకమైన ఏర్పాట్లకు, వారిచేతము సందింపబడిన ప్రసిద్ధిచెందిన బీమా కంపెనీ
మరిన వ్రాయ:
ఆంధ్ర ఇన్సూరెన్స్ బిల్డింగ్, మండపెట్టి స్ట్రీటు మద్రాసు.
లేక
స్థానిక ఎజెంటులు, లోకలు ఏజెంటులు బరంపురం.

వ్యాపారస్థులకు మంచి తరుణము
రసాయనములు | ఎస్సెన్షియల్ ఆయిల్సు | ఔషధాలు
రంగులు | ఎరువులు | వగైరా,
సుగంధ ద్రవ్యములు | గంధకము | వగైరా.
కొనదలచినట్టిగాని, అమ్మదలచినట్టిగాని స్టాకిస్టులు, డీలర్లు మాతో సంప్రదింప గోరెదము.
R. S. KOTHARY & CO, 7, Karbala Mohammad St, Calcutta.
Telegraphic address "Overmatch" Phone - B B 562

"బగ్‌సాల్" (నల్లుల సంహారి) Bugsol FOR BED BUGS
ఇందువల్ల సకలమైనవారికి తెలియజేయ మేమనగా ది డేర్ ప్రేపర్సు, తపాలాపెట్టె 540, పి. టి. మదరాసు, వారు పై బగ్‌సాల్ (నల్లుల సంహారి) చెన్నరాజధాని రాష్ట్రంలోకి సోల్ ఏజంట్లుగా నియమింపబడియున్నారు.
ప్రతి జిల్లాకు ఏజంట్లు కావలెను.
ఆల్ ఇండియా ఏజంట్లు:—జాన్ బ్రాస్ లిమిటెడ్, ఈరోడు.
తయారుచేయువారు:—కోట్టం అండ్ సన్సు, తిరువనంతపురము.

ఫ్యాక్టరీ - "తిరుచినాపల్లి" Telegrams: "Santha" Trichinopoly.
ఒరిజినల్
శాంతా వజ్రములు
మిక్కిలి ప్రకాశమైనవి
రిజిస్టర్డు | రిజిస్టర్డు
నెం. 61228 రు | నెం. 61228 రు
కమ్మల్ సైజు కమలం 1-కి రు. 1-8-0 | చేసరిసైజు కమలం 1-కి రు. 1-4-0
కమ్మల్ సైజు రాయల్ స్టార్ వజ్రములు చేసరిసైజు
కమలం 1-కిరు. 1-4 | కమలం 1-కి రు. 1
రాళ్లుపెట్టిన నగలు అర్జర్లు బట్టి చేసి ఇవ్వబడును. బయటూరు అర్జర్లు వెంటనే గమనింపబడును.
ప్రొప్రయిటరు:— వి. పి. నరసిమ్మలు నాయుడు,
పరాఫు వ్యాపారం, పెద్దబజారువీధి, తిరుచినాపల్లి.

కంట్రోలు తాసిల్దారు లంచపు కేసు

డిఫెన్సుసాక్షుల విచారణ

చిత్తూరు, ఏప్రిల్ 23:—

చిత్తూరు భాగ్యం కంట్రోలు తహసీల్దారను శ్రీ పాపయ్యనాయుడుగారిపై తేబడిన క్రిమినల్ కేసులో ఈ నెల 21 వ తేదీనుండియు, నిందిత డిప్యూటీ మేజస్ట్రేటు డబ్ల్యు. ఇ. జ్ఞానముత్తుగారి యెదుట డిఫెన్సు సాక్ష్య విచారణ జరుగుచున్నది.

ముద్దాయిలపక్షమున, మిల్కు సొసైటీ మేనేజరను మునిరత్నంరెడ్డి మొదటసాక్ష్యమొసగుచు తమ సొసైటీలో పాలసప్లై సరిగ లేదని ఎట్టి ఫిర్యాదును రాలేదనిం. చిత్తూరులో 25 సంవత్సరముగ వకీలుగనున్న ఆర్. దేవరాజులునాయుడుగారు రెండవ సాక్షి. తాను పాపయ్యనాయుడుగారు కలసి పాలసప్లయి సరిగ లేదని సొసైటీకి ఫిర్యాదుచేయనెంచితిమనియు, జనవరి 6 వ తేదీఉదయం 9 గంటలకు ముద్దాయి ఇంటికి రాలేదనియు, అతనికై వేచియుండి అతను రాగానే ఫిర్యాదులాటను అతని కిచ్చితి ననియు, ఆవిషయమై తాము మట్లాడు కొనుచుండగా పోలీసువారు వచ్చి ముద్దాయిని పోదాచేసిరనియు నడిచెను. ముద్దాయికిని, పోలీస్ స్టేషను సబ్ ఇనస్పెక్టరు శ్రీరాములకు, పాపయ్యనాయుడుగారికిఅదివరలో విరోధముగలదనియు నడిచెను. క్రాసుపరీక్షలో సమాధాన మొసగుచు, 6 వ తేదీ 9 గంటలకు ముద్దాయి యింటికి వచ్చినతోడనే అతనితో బాటు తానుకూడ ఇంటిలోనికిపోతిననియు పోలీసువారు రాకపూర్వం ముద్దాయి ఏగదిలో నికిని పోలేదనియు నడిచెను.

పత్తికొండ గ్రామ మునసబు రంగప్ప సాక్ష్యమొసగుచు నిట్లు దెలిపెను:—

నాకున్ను, చిన్న బసప్పకున్ను చాల దినములుగా విరోధము గలదు. చిత్తూరు జిల్లానుంచి మైసూరు ఎల్లలకు ఆహారవస్తువులను తీసుకొనిపోవు బండ్లను నేను తనిఖీ చేయుట కర్థము. కొవున నట్లు సామానుల పంపు సావుకార్లకు నామీద కోపమువచ్చి యిట్టి పిటీషను వ్రాసినారు. జనవరి 3 తేదీ రాత్రి యట్లు పోవుచుండిన రెండు బండ్లను నిలిపివేసి పలమనేరికి త్రిప్పి పంపితిని. బండు పలమనేరికి వచ్చినప్పుడు పోలీస్‌వారు (అనగా డిప్టీ సూపరింటెండెంటు) బండు మావి యనియు విడిచిపెట్టమనియును చెప్పినారు. ఈ సంగతి పలమనేరి తాసీల్దారుగారికి రిపోర్టు చేసినాను. ఆయన యేమి విచారించినారో నాకు తెలియదు.

4-5 నెలల కిందట కొన్ని లారీలు మా యూరిగుండా పోయినవి. వాటిని నిలుపుటకు నేను తలారిని పంపితిని. వాని మీదుగా లారీని త్రిప్పి, బండిని నిలుపకనే, తోలుకొనిపోయిరి. ఆ లారీలలో మూటలుండినవి. ఆ మూటలమీద పోలీసువారుండిరి. అట్లు రెండుదఫాలు పోయినవి. ఆవిషయమునుకూడా మా తాసీల్దారుతో చెప్పినాను. మేమచ్చట తనిఖీచేయుటవలన లారీలు దొంగ త్రోవలలోకూడా పోవుట కలదు. పాపయ్యనాయుడు (ముద్దాయి) గారిని నాకు తెలుసును. వీరు తనిఖీకి వచ్చుండేవారు లారీలలో పోలీసువారు సామానులను తోలుకొనిపోయిన సమాచారమును పాపయ్యకు చెప్పినాను. ఆయన కూడా హెచ్చరించి యున్నారు. ప్రకృతము నేను సస్పెన్షన్‌లో నున్నాను.

ప్రాసిక్యూషన్‌వారి క్రాసులో రంగప్ప, ఈ విధముగా చెప్పెను.

పోలీసువారు లారీలలో వచ్చిన తేదీలను నేను చెప్పలేను. లారీల నెవ్వరు పంపినారో, ఎచ్చటికి పోయినవో, సర్కారు ఉత్తరువు మీద పోయినవో, నాకు తెలియదు. దీనినింగూర్చి తాసీల్దారుగారికి నోటిమాటల మూలముగా చెప్పినానేకాని వ్రాతమూలమున రిపోర్టు చేయలేదు. లారీలలో పోయినవారు పోలీస్‌వారని యెట్లుచెప్పగలవని ప్రాసిక్యూషన్‌వారడిగినందుకు పోయినవారిలో నొకనికి పోలీసుటోపీ యుండినది. మరియొకనికి పోలీసు బాజీలున్ను, గుండీలున్ను చొక్కాయమీద నుండినవి.

జనవరి 3 వ తేదీకి ముందుగా నన్ను అధికారులు విచారించినారు. జాగ్రతతో నుండమని చెప్పినారు.

కన్నప్ప అను టెయిలరు తరువాత సాక్ష్యమొసగుచు నిట్లుపలికెను: ముద్దాయి పాపయ్యనాయుడుగారికి ముందు ఆ యింటిలో సర్కిల్ ఇన్‌స్పెక్టరు ఆళ్వారునాయుడుగా రుండిరి. వారి యింటిలో 4 గురు పిల్లవాళ్లుండిరి. వారు రాత్రులలో రెండవ ఆటకు సినిమాలకు వెళ్లి సర్కిల్ ఇనస్పెక్టరుగారికి తెలియకనే మిద్దెమీదికెక్కి దిగిపోవుచుండేవారు. జన 4 తేదినాడు పాపయ్య తలుపు తీసినప్పుడు అతనితో కూడా వకీలు దేవరాజులు నాయుడుగారు, నారాయణస్వామినీ లోపలికి వెళ్లిరి. నేనా దినమున పాపు తెరచినపుడు 8 గంటలు పాపయ్య వచ్చినప్పుడు ఉదయము 9 ఘంటలు. పాపయ్య వచ్చువరకు తలుపు మూయబడియే యుండినది.

తరువాత ఒక కాన్‌స్టేబిలు డిప్యూటీ మేజస్ట్రేటు సమస్తాయు 5, 6 సాక్షులుగ హాజరై కొంత రికార్డును దాఖలుచేసిరి.

రసాయనపు ఎరువుల ఉత్పత్తి

రాష్ట్రప్రభుత్వముల చర్చ

మదరాసు, ఏప్రిలు 25:

శ్రీ కొండి రామమూర్తిగారు ఐ. సి. ఎస్ అధ్యక్షులు నేడు విమానంపై ఢిల్లీకి పోయిరి. అచట వివిధరాష్ట్రప్రభుత్వప్రతినిధులు కలసి ఇండియాలో రసాయనపు ఎరువులు (అమోనియా సల్ఫేటు) తయారు చేయుటకు గూర్చిన స్కీమును చర్చించుటకు 29 తేదీ జరుగు సభలో పాల్గొందురు. స్పెషలు ఆఫీసరు ఎస్ కృష్ణస్వామిగారుకూడ వైస్రాయిగారు సభలో యీ విషయమై పాల్గొనుటకై వెళ్లిరి.

బ్రిటిషు కెమికల్ ప్లాంటు మానుఫాక్చరర్స్ అసోసియేషను (యంత్రసామగ్రి ఉత్పత్తిదారుల సంఘం) వారు లండన్‌లో యంత్రసామగ్రి ఇండియాకు పంపనియ్యకొనిరి. సాలీనా 80000 టన్నుల అమోనియా సల్ఫేటు ఇండియా అంతటిలో తయారుచేయుటకు యేర్పాటు చేయుచున్నారు. ఇది ఎచట ఎంత తయారు చేయుటకు అవకాశముండునో విచారించి సిఫార్సుచేయుటకు ఇండియాకు ఇంగ్లాండునుండి నిపుణుల సంఘమును పంపనున్నారు ఈ స్కీమునగూర్చి యిప్పుడు రాష్ట్ర ప్రభుత్వ ప్రతినిధులు చర్చింతురు.

మదరాసు ప్రభుత్వవారు గూడ ఒక ఫాక్టరీ స్థాపింపదలచిరని తెలియుచున్నది తిరువాంకూరు, మైసూరు రాష్ట్రములకు స్వంత ఫాక్టరీలు గలవు. మాచికండు విద్యుచ్ఛక్తి స్కీము సిద్ధమయిన చో, వ్యవసాయానికి ఎంతయు అవసరమగు యీ ఎరువుల ఫాక్టరీ స్థాపించుటకు ఎంతో సులభ సాధ్యముగ నుండునని ఎంచబడుచున్నది.

ఆర్యవైశ్య మహాసభ

ఆర్యవైశ్య మహాసభ కేంద్రసభ 7 వ సమావేశము మద్రాసులో ఏప్రిల్ 8 వ తేది జరుపబడినది. శ్రీ రాజా పెద్దసుబ్బరాయుడు సెట్టిగా రధ్యక్షత వహించిరి. శ్రీ దివాన్ బహదూర్ కె. సుందరంసెట్టి బి. ఎ. బి. ఎల్. గారు మహాసభకు ఉపాధ్యక్షులుగా ఎన్నుకొనబడిరి. శ్రీ రాజా పెద్దసుబ్బరాయుడు సెట్టి అధ్యక్షులుగాను, శ్రీ కొప్పరపు సుబ్బయ్యసెట్టి, పైడా సుబ్బరామసెట్టిగారు పి. ఎ. రాజుసెట్టి శ్రీ పి. యస్. భాష్యముసెట్టి ఉపాధ్యక్షులుగ ఎన్నుకొనబడిరి. వాసవి చిత్రపటాన్ని కరూపముగా వ్రాయుటకు 1944-సం॥ జూలైనెల 8 వ తేది వఱకు గడువు హెచ్చించబడినది.

30 వ తేది సాయంత్రం 3 గంటలకు రాజమండ్రిలో మధురకవి, నాళం కృష్ణరావుగారి భవనమున జరుగును.

బహిరంగసభపై నిషేధం

బెజవాడ, ఏప్రిల్ 25:

అఖిల భారత హిందూమహాసభ కార్యదర్శి శ్రీ బి. జి. కపర్డీగారు యీవారం సాయంత్రం ఉపన్యసింపనుండిన బహిరంగ సభకు అధికారులు అనుమతి యివ్వనందున ఆసభ ఆగిపోయెను. (ఆ. ప్రె)

ఆంధ్ర మహాసభ

ఆంధ్ర మహాసభ ప్రధాన కార్యదర్శి ఇట్లు వ్రాయుచున్నారు: ఆంధ్రమహాసభ స్థాయిసంఘమువారు గుంటూరులో ఈ నెల 9 వ తేదీన సమావేశమై శ్రీ॥ శ్రీ॥ శ్రీ కస్తూరిబాయి స్మారకనిధికిగాను మహాత్ముని జన్మదినోత్సవము లోపుగ అమూల్యములగు చందాలు వసూలుచేసి శ్రీ తక్కర్ బాపాగారికి సమర్పించుటకు కోరుచున్నారు అని తీర్మానించిరి.

చిన్నకొత్తలి ఫామును కాంపుకేసు

ఆదవాని, ఏప్రిల్ 21:

ఫారెస్టు ఆఫీసరు శ్రీ రంగనాథాచార్యులు గారిపై గల కేసు మరల నేడు విచారణకు ప్రారంభమైనది.

కేసులో వీరి అన్నగారగు శ్రీ గోపాలాచార్యులుగారు (వంటశాలకు మేస్త్రీ) కూడ ముద్దాయిగా చేర్చబడిరి.

నేడు ప్రాసిక్యూషన్ రెండవ సాక్షి యగు సబ్‌డివిజనల్ ఆఫీసరు వైద్యనాథ అయ్యగారు విచారింపబడిరి. వారు ఈ విధంగా చెప్పిరి. పి. డబ్ల్యు. శ్రీ రామమోహన రావుగారు ఇన్‌స్పెక్షను రిపోర్టు నాకు పంపగా దానిని నేను జిల్లా కలెక్టరుగారికి పంపితిననియు 16-9-44 తేదీన హఠాత్తుగ తనిఖీచేయగా 576 మందికి ఇవ్వవలసిన ఆహారధాన్యము అధికముగా పుచ్చుకొని ధాన్యాన్ని దుర్వినియోగం చేసి ఉందురనికూడ చెప్పిరి.

మరల కేసు 15-5-44 వ తేదీకి వాయిదా వేయబడినది.

బహిష్టు ఏకారణముచేతనైనా నలే 4, 5 దినములుగా నిలిచిపోయిన "ఋతుస్రవర్తిని" వాడిన తప్పక 24 గం॥లో గుణము కన్పించును. తెరుపుచేయును. ఖరీదు రు 2/8. సంతాన నిరోధమునకు "వర్షతి" శాశ్వతము రు. 3-0-0. తాత్కాలికము రు. 1-8-0 తపాలాఖర్చులు వేరే.
Kaviraj R. CHAKRAVORTHY,
Bhoanipore, Calcutta.
Stockists:-Appah & Co., Esplanade, Madras

మదరాసు ధరలు

మదరాసు, ఏప్రిల్ 26:—

వేరుశెనగ: (531 పౌ॥ నూ॥ 1 కి ఎక్సుపెల్లర్ గిడ్డంగులు) క్రొత్తరకం మెషిన్‌పప్పు టిడో ఆలీపెలా 71-10-0: 73-0-0 వేరుశెనగ నూనె (ఇంగ్లీషు కాండి 500 పౌనుగంది) 1 కి చెక్కురకం స్టాకులేదు ఎక్సుపెల్లర్ పేల్చుతున్నట్లోనూ 165-0-0 టు 166-0-0 పెంకాయ నూనె 38 పౌనుగంది దబ్బా 1 కి 17-2-9 కొబ్బరికాయలు (పిలోను రకం) 1100 కి 130-0-0. 150-0-0: రెండో రకం కొరడాచేరి 95-0-0. 105-0-0: ఆమదము (మిల్ డిలివరీ) ఎక్సుపెల్లరు పర్ ఇంగ్లీషు కాండి 500 పౌనుగంది 1 వ రకం 201-0-0:
పత్తెర: కొన్నూరు 48-3-3. 49-8-3.
బంగారు. వెండి: పవరను 1-కి (టోకువర) 53 8 0: పవరను 1 కి (చిల్లరధర) 53-10-0
పెట్రోలింగాను టుం 78-0-0 గోధుమపిండి 1 కి 74 4-0: పీపు వెండి టుం 100 కి (రెడి) 142-0-0: టుం వెండి 1 కి 1-7-0.

న్యూయార్కు ప్రత్తిమార్కెటు

న్యూయార్కు, ఏప్రిల్ 25:—

న్యూయార్కు ప్రత్తి: మే 21.16/21.17 జూలై 20.68/20 68: ఆక్టోబరు 19.94 19 95 డిసెంబరు 19.73/19.74 అనవరి 19 65/19 65 మార్చి 19.50 / 19.50 మిడ్లింగ్ హోదరు 21.62

కువెం (గరిష్టధర) 21-19
(కనిష్టధర) తెలియదు.

జూలై వాయిదా ధరలు

నేటి ప్రారంభం వెం 20.70
నిన్న „ 21 10

మదరాసు రేడియో

27-4-1944 గురువారం

(వి. యు. యం. 211 మీ.) ఉ॥ 8-30; మ॥ 1-0 యం. యస్. సుబ్రహ్మణ్యం (ఫిడేలు) మ॥ 1-40. 3-0 కిరాయిదారులు. 2-10; సా॥ 4-30 యం. శివరాజు, 2-30; సా॥ 5-30 యస్. వి. యస్. నారాయణస్. రా॥ 7-0 జంత్రసమ్మేళనం. 7-45 తమిళ నాటకం. 8-45; రా॥ 10-0 కే. యస్. మహాదేవన్.

మదరాసు 2. ఉ॥ 7-40; మ॥ 2-5; తెలుగులో వార్తలు. సా॥ 7-0 యుద్ధవిమర్శ. 7-10 గ్రామీయులకై తెలుగులో ప్రసారం.

నేటి ముగింపు వెం 20-68
నిన్న „ 21-15

ప్రొవిన్షియల్ టెక్స్టయిల్ కమీషనరుగారి నోటిఫికేషను

ఇండియామిల్లులలో తయారైన నూలుగుడ్డను విదేశప్రదేశములకు సమానముగా పంచు నిమిత్తమై ప్రతి యేరియాకు ఒక కోటాస్కీము యేర్పరచు ఆలోచన విచారణలో నున్నది. ఈ స్కీము ఆయా యేరియాలలో 1940 ఏప్రిల్ 1 వ తేదినుండి 1942 మార్చి 31 వరకు గల కాలపరిమితిలో సప్లయికాబడిన గుడ్డ పరిమాణమును బట్టి యేర్పాటు చేయబడును. పైన తెలిపిన కాలపరిమితిలో యీ రాష్ట్రము వెలుపలనుండి మిల్లుగుడ్డను దిగుమతిచేసుకున్న మద్రాసురాష్ట్రములోని ప్రతి డీలరు దిగువ తెలిపిన ఫారములో ఒక స్టేటుమెంటును 1944 సం॥ మే 5 వ తేదీలోగా పంపుకొనవలసినదిగా కోరబడినది.

మద్రాసు రాష్ట్రమునకు దిగుమతిచేసిన యిండియా మిల్లు నూలుగుడ్డ స్టేటుమెంటు

డీలరు పేరు, అడ్రెసు.

మిల్లుపేరు.	శోభతులు శీరలు తప్పనిసరి నెంబరులు	శోభతులు శీరలు తప్పనిసరి నెంబరులు	శోభతులు శీరలు తప్పనిసరి నెంబరులు	శోభతులు శీరలు తప్పనిసరి నెంబరులు	శోభతులు శీరలు తప్పనిసరి నెంబరులు	రంగనూలు కలిసిన తెల్ల సెక్కలు, చారలు,	అన్నరకాల ఇతర ఫ్యాంసీలు. ఇతర రకాలు: అనగా ఫ్యాంసీలు చీరలు కాపరాన్సు, చారల గజములుగా అమ్మబడెడివి మరియు నడికట్టు.	అన్నరకాల కాటన్ టెర్రీ టవళ్లు, పరుపు	అన్నరకాల నడికట్టు.	అన్నరకాల షీటులు, పిల్లోకేసులు,	ఇతర రకాల గాని జతలు గాని సరి. కింగ్ సైజు కవరు.	సైజు కవరు.	స్టేటుమెంటు.
1	2	3	4	5	6	7	8	9	10	11	12	13
గజ	గజ	గజ	గజ	గజ	గజ	గజ	గజ	గజ	గజ	గజ	గజ	పౌండు

షరా:—

2. ఈరాష్ట్రము వెలుపలి మిల్లులనుండి సరాసరిగాని, లేక డీలర్లనుండిగాని, లేక సదరు మిల్లులు డీలర్లయొక్క లోకల్ బ్రాంచీలనుండిగాని సరకు తెచ్చుకున్న డీలర్లుమాత్రమే యీ స్టేటుమెంట్లు పంపవలెను.

2 ఈ స్టేటుమెంట్లలో యిండియాలోని మిల్లులయందు తయారైన గుడ్డనుమాత్రమే చేర్చవలెను. విదేశములనుండి దిగుమతి చేసిన గుడ్డను వదిలివేయవలెను.

3. దిగువ తెలిపిన మాన్యుఫాక్చరింగ్ సెంటరులనిమయములోనే స్టేటుమెంట్లు పంపవలెను. ఈ సెంటరులకు విడివిడిగా స్టేటుమెంట్లు పంపవలెను.

I. అహమ్మదాబాదు మిల్లులు.
II బొంబే ఐలెండులోని మిల్లులు.
III. బొంబాయిరాష్ట్రములోని యితర మిల్లులు.
IV. మధ్యపరగణాలు బీరారులోని మిల్లులు.
V. సంయుక్తపరగణాలలోని మిల్లులు.
VI. ఢిల్లీలోని మిల్లులు.

4. ఈ స్టేటుమెంట్లు, లోకల్ ప్రెస్సుగుడ్డ అసోసియేషను వున్నయెడల వారికిగా, లేకపోతే ఆయా జిల్లాయొక్క టెక్స్టయిల్ కంట్రోల్ ఆఫీసరుగారికిగాని పంపుకొనవలెను.

ఆంధ్రా ఆయిల్ ఎక్సుపెల్లర్లు
END DRIVE EXPELLER
బలిష్టమైన భాగములు.
సులభమైన పనితనము.
నూనె చాలహెచ్చుగా యిచ్చును.
దిగుబడికి గ్యారంటీ ఇవ్వబడును.


ఇంతవరకు యే ఎక్సుపెల్లర్సులోను వుపయోగించనటువంటి స్పెషల్ పరం డ్రైవు అమర్చబడినందున చులకనగా నడవడమే కాకుండా పవరు చాలా తక్కువగా తీసుకొని హెచ్చుపని యిచ్చును. బిలిల్ వీల్సు అవసరములేదు.
ఎక్సుపెల్లర్సు బెజవాడ స్టాకునుంచి వెంటనే డెలివరి యివ్వబడును.
మాన్యుఫ్యాక్చరర్సు:
డైనుండు మెషినరీ మాన్యుఫ్యాక్చరింగు వర్క్సు, బెజవాడ.
సోల్ డిస్ట్రిబ్యూటర్సు:
ఆంధ్రా యింజనీరింగు కంపెనీ, బెజవాడ.
ప్రొప్రయిటరు:—సి. వి. రెడ్డి, బి. ఏ.

Edited, Printed & Published by S. Sambhu Prasad at the Andhra Patrika Press, 7, Thambu Chetty St, Madras.